# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 340 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, గురువారం.10.04.2025 పేజీలు :6 వెల : రూ.4


## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078 97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# గుజరాత్ రాష్ట్రీయ రక్ష యూనివర్సిటీలో నూతన వైస్ ఛాన్సర్ల సమూహ సమావేశం

## విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మార్గదర్శకం

**గుజరాత్ ప్రత్యేక ప్రతినిధి నివాస్ న్యూస్ ఏప్రిల్ 9:**

గుజరాత్ రాష్ట్రీయ రక్ష యూనివర్సిటీలో, నూతన ఎన్నికైన వైస్ ఛాన్సర్ నాయకత్వంలో రెండు రోజుల పాటు సాగిన సమగ్ర సమావేశంలో, విద్యార్థుల సృజనాత్మకత, పరిశోధనా నైపుణ్యాలు మరియు అంతర్జాతీయ ప్రమాణాల ఆధారంగా కొత్త కోర్సులు, సబ్జెక్టులు మరియు విద్యా కోర్సుల రూపకల్పనపై గణనీయమైన చర్చలు జరిపాయి. ఈ మీటింగ్ విద్యార్థుల భవిష్యత్తును సుదీర్ఘంగా తీర్చిదిద్దేందుకు, ఆధునిక విద్యా విధానాలను పునరుద్ధరించేందుకు కీలక నిర్ణయాలు తీసుకోవడంలో ప్రధాన పాత్రని వహించినట్లు స్పష్టమైంది.

సమావేశ పరిచయం

నూతన నియమావళి – అంతర్జాతీయ దృష్టికోణం:

యూనివర్శిటీ నూతన వైస్ ఛాన్సర్ విభాగం, సమకాలీన అంతర్జాతీయ ప్రమాణాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల జీవన రేఖలను తీర్చిదిద్దే విధానాన్ని ఖచ్చితంగా నిర్దేశించింది. ఆధునిక విద్యా సాంకేతికత, పరిశ్రమల తత్వం మరియు పారిశ్రామిక అవసరాలను పరిగణనలోకి తీసుకొని పాఠ్యక్రమాల పునరుద్ధరణకు ఈ సమావేశం కీలక వేదికగా నిలిచింది.

విద్యా సాంకేతికత – పాఠ్య సమగ్రత:

అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా, సమకాలీన పరిశ్రమల అవసరాలను దృష్టిలో పెట్టి కొత్త కోర్సులు మరియు సబ్జెక్టుల రూపకల్పనకు మద్దతు, ఆవిష్కరణా చర్చలు మరియు స్పష్టమైన వివరణలతో విద్యా విధానంలో మార్పులు తీసుకోవాలని మీటింగ్‌లో ప్రతిజ్ఞ ప్రకటించబడింది.

విద్యార్థుల భవిష్యత్తు రూపకల్పనపై ప్రత్యేక దృష్టి:

భవిష్యత్తు పై దృష్టి:

విద్యార్థుల సృజనాత్మకత, పరిశోధనా స్వభావం మరియు అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీనైపుణ్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా, పాఠ్యక్రమాల రూపకల్పనలో విద్యార్థుల భవిష్యత్తును ప్రధాన అంశంగా ఉంచడం పై గాఢ చర్చ జరిగింది. విద్యార్థులు తమ నైపుణ్యాలను స్వయంగా అభివృద్ధి చేసుకోవటానికి, ప్రపంచస్థాయిలో తమ ప్రతిభను ప్రతిబింబించేందుకు ప్రత్యేక అవకాశాలు సృష్టించాల్సిన అవసరం పై ఆసక్తికర నిర్ణయాలు తీసుకున్నారు.

అంతర్జాతీయ ప్రమాణాలను పాటించడం:

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ యూనివర్శిటీలు, పరిశోధనా కేంద్రాలు మరియు పద్ధతుల ఆధారంగా, విద్యార్థుల స్వీయ అభివృద్ధిని ప్రేరేపించేలా పాఠ్యక్రమాలను రూపకల్పన చేయాలని నిర్ణయించారు. కోర్సు రూపకల్పనలో కీలక అంశాలు

నూతన కోర్సుల రూపకల్పన:

విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు దిశను లక్ష్యంగా, పరిశోధన మరియు సృజనాత్మకతను ప్రేరేపించే పాఠ్యమాలుల రూపంలో కొత్త సబ్జెక్టులు రూపొందించడం. సాంకేతిక పరివర్తనలు, పరిశోధనా సంస్థలు మరియు ఆధునిక ఆవిష్కరణలను దృష్టిలో ఉంచుకుని కోర్సులను నవీకరించి విద్యార్థుల ఆలోచనా శక్తిని మరింత మెరుగుపరచడం.

అధ్యాపకుల పాత్ర:

తమ అనుభవాలను ఆధారంగా, సరళమైన మరియు







స్పష్టమైన భాషలో కోర్సుల వివరణలను విద్యార్థులకు అందించడం. ప్రయోగశాలలు, సిమ్యులేటర్లు మరియు సాంకేతిక వేదికలను వినియోగించి, కొత్త ఆలోచనలతో విద్యార్థుల ఉత్తేజాన్ని ప్రేరేపించడం. అదనపు కోర్సులు పరిశోధన కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వాభివృద్ధి మరియు నాయకత్వ నైపుణ్యాలను మెరుగుపరచడానికి, ప్రాజెక్ట్ ఆధారిత పాఠ్యక్రమాలు , పరిశోధన అవగాహన కార్యక్రమాలు సమగ్రంగా అమలు చేయాలని నిర్ణయించబడ్డాయి.

విద్యార్థుల ప్రామాణికత – భవిష్యత్తుకు బంగారు బాటలు:

విద్యార్థి ప్రామాణికత

ప్రతి విద్యార్థి వ్యక్తిగత మరియు సామూహిక అభివృద్ధికి దోహదపడే మార్గదర్శక, అత్యున్నత పాఠ్యాంశ రూపకల్పనలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, పరిశోధన, సృజనాత్మకత మరియు ఆలోచనా పరిమాణాన్ని పెంపొందించే ఆధునిక పాఠ్యాంశాలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించబడింది.

అధికారాల నిర్వహణ

కోర్సు రూపకల్పన, విద్యార్థుల నమోదు మరియు అధ్యాపకుల నియామక విధానాలను పారదర్శకంగా నిర్వహించే నియమావళిని రూపొందించి, సమగ్ర విద్యా విధానాన్ని అమలు చేయడానికి సిద్ధత చూపారు.

సమావేశ మూల్యాంకనం – భవిష్యత్తు ప్రణాళికలు

నూతన వైస్ ఛాన్సర్ నేతృత్వం

ఈ సమగ్ర మీటింగ్‌లో, నూతన వైస్ ఛాన్సర్ నాయకత్వంలో విద్యార్థుల భవిష్యత్తును అంతర్జాతీయ ప్రమాణాల ఆధారంగా తీర్చిదిద్దేందుకు, పాఠ్యాంశాల్లో సమకాలీన మార్పులకు ప్రాధాన్యత ఇచ్చి తక్షణ మార్పులు, కొత్త కోర్సుల అమలు మరియు వినూత్న సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని నిర్ణయాలు తీసుకున్నారు.

ప్రొఫెసర్ గౌరిశెట్టి శంకర్ లింగం ప్రత్యేక

తెలంగాణలోని చైతన్య యూనివర్శిటీ నుండి కొత్తగా వైస్ ఛాన్సర్‌గా నియమించబడిన ప్రొఫెసర్ గౌరిశెట్టి శంకర్ లింగం ఈ మీటింగ్‌లో ప్రసంగించి, "విద్యార్థుల భవిష్యత్తు పూర్తిగా యూనివర్శిటీ ఆధారంగా ఉంటుందని" స్పష్టం చేశారు.

అయన చెప్పిన మాటలు:

"మా పని విద్యార్థులను ఒక్క మహోన్నతమైన శిఖరాలకు తీసుకెళ్లడమే" ఆ మాటల ద్వారా, విద్యార్థుల శిక్షణ, సాంకేతిక నైపుణ్యాలు మరియు పరిశోధనా సామర్థ్యాలను అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం తీర్చిదిద్దుతూ, ప్రపంచ స్థాయిలో సిద్ధం చేయడంలో యూనివర్శిటీ, అధ్యాపకులు మరియు పాలక సంస్థలు కలిసి కృషి చేయాల్సిన అవసరం పై గాఢ చర్చ జరిగింది. ఈ నూతన వైస్ ఛాన్సర్ల సమూహ మీటింగ్ ద్వారా, గుజరాత్ రాష్ట్రీయ రక్ష యూనివర్శిటీ రూపకల్పనలో ప్రవేశపెట్టబోయే విద్యా విధానాలు, సిలబస్ రూపకల్పన మరియు కోర్సు అభివృద్ధి పథాలు అంతర్జాతీయ ప్రమాణాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు విద్యార్థుల నైపుణ్యాల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని, వారినే ఒక బంగారు మార్గదర్శకంగా తీర్చిదిద్దడానికి కీలక అడుగులు అవుతాయని నిరూపించాయి. ప్రొఫెసర్ గౌరిశెట్టి శంకర్ లింగం వారి ప్రసంగంలో, విద్యార్థులను ప్రపంచ స్థాయిలో సిద్ధం చేయడం కోసం యూనివర్శిటీ నిర్వాహణ, అధ్యాపకులు మరియు పాలక సంస్థలు కలిసి సమగ్ర మార్గదర్శక శ్రేణిని సృష్టించాల్సిన అవసరం గురించి గాఢంగా చర్చించారు. ఈ సమావేశంలో, మేధావులు, రాజకీయ నాయకులు మరియు విద్యా రంగంలోని ప్రముఖుల దృష్టిని ఆకర్షించేలా, సమగ్ర విద్యా పునరాకృతీకరణలో ఒక కీలక మైలురాయిగా నిలుస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు మార్గాలు అందించేందుకు, అవసరమైన సాంకేతికత, పరిశోధనా నైపుణ్యాలు మరియు సృజనాత్మకతను అభివృద్ధి చేయటానికి ఒక స్పష్టమైన మార్గదర్శకం అందించడంలో ఎత్తివేసింది.

# గాడ్సే సిద్ధాంతాలను మోడీ ప్రోత్సహిస్తున్నాడుసీఎం రేవంత్ రెడ్డి!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 9**

కులాలు,మతాల మధ్య ప్రధాని మోడీ చిచ్చుపెడు తున్నారని, గాంధీ విధానాలకు వ్యతిరేకంగా పని చేస్తున్నారంటూ అహ్మదాబాద్, వేదికగా జరుగుతున్న ఏఐసీసీ ప్లీనరీ సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆగ్రహం వ్యక్తం చేశారు. గాడ్సే సిద్ధాంతాన్ని మోడీ ప్రోత్సహిస్తున్నారని దేశాన్ని విభజించాలని కమల నాథులు చూస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణలో బిజెపిని అడుగుపెట్టనీయబోమని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానిం చారు . తెలంగాణలో కులగణన చేసి రాహుల్ గాంధీ కి ఇచ్చిన మాట నిలబెట్టు కున్నట్లు తెలిపారు. అధికా రంలోకి వచ్చిన అనతి కాలంలోనే రైతులకు రుణమాఫీ చేసినట్లు చెప్పారు. మోడీ, బీజేపీ నేతలు గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అహ్మదాబాద్ లో జరుగుతున్న ఎఐసిసి సమావేశాల రెండో రోజైన నేడు రేవంత్ మాట్లాడు తూ..దేశంలో కుల గణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే అని గర్వంగా తెలిపారు. రాష్ట్రంలోని కుల గణనను తాము విజయవంతంగా పూర్తి చేశామని, అదే తరహాలో దేశవ్యాప్తంగా కూడా జనాభా గణనతో పాటు కుల గణన జరగాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం 21 వేల కోట్ల వ్యవసాయ రుణాలను మాఫీ (మిగతా 3 లో)


# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

మెహదీపట్నం, ఏప్రిల్ 9: హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను ప్రస్తుత ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీయూడబ్ల్యూ జే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ డిమాండ్ చేశారు. బుధవారం నాంపల్లిలోని టీఎన్జీవో భవన్లో జరిగిన టీయూడబ్ల్యూజే హైదరాబాద్ అడహాక్ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ జర్నలిస్టులకు నివాస స్థలాలు అందించే విషయంలో ప్రభుత్వాలు అలసత్వ వైఖరిని అవలంభిస్తున్నాయని, వెంటనే ప్రస్తుత ప్రభుత్వం దీనిపై స్పందించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.











# అర్ధరాత్రి మోటార్ల దొంగల బీభత్సవం




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

గీసుకొండ మండలం బొడ్డు చింతలపల్లి గ్రామ శివారులోని కెనాల్కు పెట్టిన మోటార్లను దాదాపు 15కు పైగా దొంగలించడం జరిగింది కాగా దొంగలించిన రైతుల యొక్క మోటర్ వివరాలు తుమ్మలపల్లి నారాయణ జన్నారపు రాజేష్ కూనమల సత్యమూర్తి పోగుల బాలరాజు కేదాశిరాజు దేవులపల్లి రమేష్ గడ్డి అయిలయ్య ఉన్నారు రైతులు ఉదయం మొక్కజొన్న చేనుకు నీరు కట్టడానికి కెనాల్ కాడికి వెళ్లారు మోటార్ స్టాటర్ ఆన్ చేయగా నీళ్లు రాకపోవడం చూసి కెనాల్ దగ్గరికి వెళ్లారు అక్కడ రైతుల యొక్క మోటర్ లేకపోవడంతో అందరూ ఆశ్చర్యపోయారు బొడ్డు చింతల పెల్లి రైతులు పోలీస్ స్టేషన్ సంప్రదించగా గీసుకొండ ఎస్ హెచ్ ఓ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

# మాగనూర్ లో ఉచిత కంటి వైద్య శిబిరాన్నిప్రారంభించిన మాగనూర్ మండల.అధ్యక్షులు ఆనంద్ గౌడ్.



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా.మక్తల్ నియోజకవర్గం మాగనూర్ కేంద్రంలో గ్రామపంచాయతీ ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాగానూర్ మండల పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ మక్తల్ నియోజకవర్గం విద్య/వైద్యానికి వెనుకబడిన ప్రాంతం ఇక్కడి ప్రజలు చాలా బీదరికానికి చెందినవారు , నియోజకవర్గ ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేటట్లు నిరంతరం శ్రమిస్తూ నేడు ఎమ్మెల్యే సహకారంతో రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో వాకిటి శ్రీహరన్న సేవా సమితి ఆధ్వర్యంలో మాగనూరు మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయంతో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అయింది, శాసనసభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో మాగనూరు మండలం గ్రామ పరిసర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది, దాదాపుగా 130మందికిపైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా52మందికి పైగా కంటి పొరల సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ కు ప్రత్యేక వాహనంలో తరలించడం జరిగింది, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గంలో ప్రతి మండలంలో కంటి వైద్య శిబిరాలతో పాటు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తూ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలను అందించడంలో ఎమ్మెల్యే సహకారం పట్ల మాగనూరు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు , ప్రతి ఒక్కరూ ఇట్టి ఉచిత వైద్య క్యాంప్ లను సద్వినియోగం పరుచుకోవాలని కోరడం జరిగింది, సర్వేంద్రియానం నయనం ప్రధానం అనే మాటతో కంటి చూపు లోపం ఉన్నవారికి వయోవృద్ధులైనటువంటి వారికి మొదటి ప్రాధాన్యత కల్పిస్తూ కంటి ఆపరేషన్ తో పాటు ఉచితంగా మందులు, అద్దాలను అందించడం జరుగుతుందని ఈ సందర్భంలో తెలపడం జరిగింది, ఇట్టి క్యాంపును ఏర్పాటు చేసి విజయవంతం చేసిన డాక్టర్ వాకిటి శ్రీహరన్న సేవా సమితి బృందాన్ని అభినందించడం జరిగింది, అదేవిధంగా క్యాంప్ కు సహకరించిన రామ్ రెడ్డి లయన్స్ వైద్య నిపుణులు జ్యోతి, సత్యంగౌడ్, ఖజా, ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ/ వర్కర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభినందించడం జరిగింది, ఇట్టి క్యాంప్ లో పాల్గొన్న నాయకులు వేణు గౌడ్ ,ఆనంద్, లక్ష్మన్న, చక్రపాణి, ఉదయ్ శ్రీహరన్న సేవా సమితి సభ్యులు ఏ. రవికుమార్, నూరుద్దీన్, హుసముద్దీన్, బోయ నరసింహ, తదితరులు పాల్గొన్నారు

# క్రికెట్ బ్యాట్ లు వితరణ చేసిన టి.సేవా రాష్ట్ర అధ్యక్షులు వి హాథిరామ్





**నివాస్ న్యూస్ టేకులపల్లి**

లక్ష్మీపురం గ్రామం కొప్పురాయి గ్రామపంచాయతీ టేకులపల్లి యువకులకు క్రికెట్ బ్యాట్ లు వితరణ చేసిన గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి హాథిరామ్ నాయక్ మరియు జి పి ఎస్ ఒడ్డు గూడెం హెచ్ ఎం గోగెల నాగేశ్వరరావు విద్యార్థులు యువకులు ఎండా కాలంలో ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలని చెడు అలవాట్లకు బానిస కాకుండా ఆన్లైన్ గేమ్స్ కు బానిస కాకుండా సమాజంలో మంచి మార్గం లో నడవాలని, డ్రగ్స్ కు బానిస కాకుండా శారీరక శ్రమ మానసిక ఆరోగ్యం కోసం ఆటలు ఆడాలని ఆటలతో మంచి స్నేహ సంబంధాలు కలిగి ఉండాలనీ..అని తమ వంతు సహాయంగా బ్యాట్ వితరణ చేసిన ఉపాధ్యాయులు. ఈ కార్యక్రమంలో బి.తులసి రామ్, యువకులు చీమల సురేందర్, కుంజా పవన్,కుంజ రాజు, కుంజ ప్రవీణ్,కుంజ రాజశేఖర్ మహేష్,సిద్దు,వెంకట్,రవి తదితరులు పాల్గొన్నారు

# వక్ఫ్ బచావో ర్యాలీని జయప్రదం చేయండి: డిసీసీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖాన్

## ముస్లింల మనోభావాలను దెబ్బతీసేందుకే కేంద్ర ప్రభుత్వం వాక్ఫ్ బిల్లు చట్టాన్ని తీసుకొచ్చింది.



**నివాస్ న్యూస్ కొత్తగూడెం :**

వక్ఫ్ చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఈ చట్టాన్ని ఉపసంహరించుకునే వరకు దశల వారిగా నిరసన చేపడతామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖాలేద్ సైఫుల్లా అన్నారు. కొత్తగూడెం మైనారిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు.. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా అన్ని మత, సామాజిక సంస్థల సమన్వయంతో దేశవ్యాప్త ఉద్యమానికి నాయకత్వం వహిస్తామని తెలిపింది. సవరణలను పూర్తిగా రద్దు చేసే వరకు ఊరుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. దేశంలోని ముస్లిం సమాజం ఎలాంటి భయాందోళనకు గురవ్వాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ విషయంపై తమతో కలిసి వచ్చే శక్తులతో కలిసి పోరాటం చేస్తామన్నారు. ఈ నెల 13న హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద చేపట్టనున్న వక్ఫ్ బచావో ర్యాలీ ప్రదర్శనను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు సిరాజుద్దీన్,జిల్లా ఉపాధ్యక్షులు కరీం పాషా,సెక్రటరీ గౌస్ పాషా,టౌన్ అధ్యక్షులు జానీ పాషా,వైస్ ప్రెసిడెంట్ అక్బర్ బాయ్,జనరల్ సెక్రటరీ ఖామర్ బాయ్,చుంచుపల్లి మైనారిటీ అధ్యక్షులు గోరేబాబు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం ప్రజాసేవలోనే మాజీ మున్సిపల్ కౌన్సిలర్, డిఆర్ యుసిసి సభ్యులు : యరమల శ్రీనివాస్ రెడ్డి

## పాతికేళ్ల రాజకీయ అనుభవంలో పారదర్శకంగా పనిచేసిన వ్యక్తి ప్రజల చిరునవ్వుల్లో ఆనందం... సంతృప్తి : వై. శ్రీనివాస్ రెడ్డి

**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహా పురుషులవుతారు అని రుజువు చేస్తున్నారు.... ప్రజల సంక్షేమమే ధ్యేయంగా... కొవ్వొతిల కరిగిపోతూ..ఎల్లప్పుడూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల చిరునవ్వుల్లో తన ఆనందాన్ని నింపుకుంటూ.. అందరూ బాగుండాలి అందులో నేనుండాలి అని అంటూ నిత్యం ప్రజల్లో ఉండి ప్రజా నాయకుడిగా పేరుగాంచారు మాజీ కౌన్సిలర్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్, మరియు సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ మెంబర్ (డిఆర్ యుసిసి) యరమల శ్రీనివాస్ రెడ్డి. కొత్తగూడెం పట్టణంలో రెండు గఫాలుగా మున్సిపాలిటీ కౌన్సిలర్ గా గెలిచి ప్రజల దాహార్తి తీర్చడంలోనూ,రోడ్లు వేయించడంలోనూ పలు అభివృద్ధి పనులను ముందున్నారు వైఎస్ఆర్. పాతికేళ్ల రాజకీయ ప్రజా జీవితంలో ఏది ఆశించకుండా మున్సిపాలిటీ పనులలో పారదర్శకంగా నిర్వహించి అందరి మన్ననలు పొందారు.ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు జైలు జీవితం అనుభవించారు.ఎన్ని పోరాటాల



ఉద్యమాలు చేసిన ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసమేనని ఆయన అంటున్నారు.నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజల సంక్షేమ కోసం పనిచేస్తున్న యరమల శ్రీనివాస్ రెడ్డిని పలువురు జిల్లా ప్రముఖులు మరియు పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు.

# పాదయాత్రలో పాల్గొన్న యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్





**పటాన్చెరు: ఏప్రిల్ 9 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

బీఆర్ఎస్ పార్టీ కో-కోఆర్డినేటర్, 111వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి ఈ రోజు బీరంగూడ నుండి రుద్రారం గణేష్ గడ్డ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రివర్యులు, సిద్ధిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు రుద్రారం గణేష్ గడ్డ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ హరీష్ అన్న తో కలిసి గణేష్ గడ్డ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి హరీష్ రావు గారు మాట్లాడుతూ రాబోయేది బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమే అని, అందుకు ప్రతి కార్యకర్త ఇప్పటి నుంచే శ్రమించాలనీ దిశా నిర్దేశించారు. పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఈ నెల 27వ తేదీన వరంగల్లో నిర్వహించే బహిరంగ సభకు పెద్ద ఎత్తున హాజరయ్యేలా చూడాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మధుసూదనాచారి , సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ , మాజీ శాసనసభ్యులు సత్యనారాయణ , కార్పొరేటర్ మెట్టు కుమార్ , మాజీ మునిసిపల్ చైర్పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి , లలిత సొమ్మారెడ్డి , జిన్నారం వెంకటేష్ గౌడ్ , గోవర్ధన్ రెడ్డి , బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, వార్డ్ మెంబర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సి ఇ ఐ ఆర్ పోర్టల్ నందు నమోదు చేయబడిన 332 మొబైల్స్ రికవరీ బాధితులకు..

**సెల్ ఫోన్ పోగొట్టుకున్నారా. సి ఇ ఐ ఆర్పోర్టల్ నందు దరఖాస్తు చేయండి..**
**సి ఇ ఐ ఆర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలకు సూచించిన.**
**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపియస్. గారు.**







సంగారెడ్,ఏప్రిల్ 09, నివాస్ న్యూస్... నాడు జిల్లా పోలీసు కార్యాలయం సంగారెడ్డి నందు ఏర్పాటు చేసిన "మొబైల్ రికవరీ మేళ"లో జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్, ఐపియస్. గారు మాట్లాడుతూ.. దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్న సెల్ ఫోన్ల రికవరీ కోసం గత 15 రోజుల క్రితం జిల్లా ఐటి-సెల్ సిబ్బందితో స్పెషల్ టీమ్స్ ను ఏర్పాటు చేసి, ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. సి ఇ ఐ ఆర్ పోర్టల్ ప్రారంభమైన నాటి నుండి ఇప్పటి వరకు నమోదు చేయబడిన 9878 దరఖాస్తులలో 2150 ఫోన్లను గుర్తించి, ఇదివరకే బాధితులకు అందించడం జరిగిందని, ఇందులో గత 15 రోజుల క్రితం ఏర్పాటు చేయబడిన స్పెషల్ టీమ్స్ ద్వారా - 332 సెల్ ఫోన్ లను మన రాష్ట్రంలోనే కాకుండా పొరుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి రికవరీ చేయడం జరిగందని జిల్లా ఎస్పీ గారు వివరించారు. వాటిని ఈ రోజు "మొబైల్ రికవరీ మేళ" కార్యక్రమం ద్వారా బాధితులకు అందించడం జరుగుతుందన్నారు. మొబైల్ ఫోన్ లేనిదే ఒక చిన్న లావాదేవీ కూడా చేయలేని ఈ రోజుల్లో, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్ వంటివి మొబైలో సేవ్ చేసి పెట్టుకుంటారని తెలిసిన సైబర్ నేరగాళు మొబైల్ దొంగిలించి, వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మధ్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై తేదీ (డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్) సి ఇ ఐ ఆర్ పోర్టల్ ను 17-మే-2023 లో అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని ఎస్పీ గారు వివరించారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే పోర్టల్ (https://www.ceir.gov.in ) నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ దొంగలు, దొంగిలించిన ఫోన్ లను, మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని, దొంగిలించబడిన ఫోన్ అని తెలియక, కొనుగోలు చేసిన అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారు అన్నారు. ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఆన్లైన్ బెట్టింగ్, బెట్టింగ్ యాప్స్ మాటున సైబర్ నేరగాళ్లు పొంచి ఉన్నారని గుర్తించాలని అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ ఆడిన, ప్రమోట్ చేసిన అట్టి వ్యక్తులపై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. డిజిటల్ అరెస్ట్ అని, కస్టమ్స్ అధికారినని, వీడియో కాల్స్ వస్తే నమ్మరాదని, సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని, అత్యాశకు పోయి అనవసర లింకు లను ఓపెన్ చేయకూడదని, ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైనట్లైతే వెంటనే 1930 కు కాల్ చేసి గాని, సైబర్ క్రైమ్ (https://www.cybercrime.gov.in) నందు గాని ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. ఈ స్పెషల్ టీం నందు సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార, టెక్నికల్ అసిస్టెంట్ రాజలింగం, జ్యోతి, భవాని, స్నేహిత, ఇర్ఫాన్ అలీ, హరికృష్ణ, సతీష్, దీపక్, ఉదయ్, మమత, భారతి, ఇందిర, విజయ్, హరీష్ తదితర ఐటి సెల్ సిబ్బందిని ఎస్పీ గారు అభినందించారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పరామర్శ

## వరదయ్య పాలెం, కేవీబి పురం మండలాల్లో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

సత్యవేడు .బుధవారం నియోజక వర్గంలోని రెండు మండలాల్లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సుడిగాలి పర్యటన చేసి మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఉదయం కేవీబి పురం మండలం లోని సిద్దమనాయుడు కండ్రిగ కు ఎమ్మెల్యే చేరుకొని మృతి చెందిన మునిరాజమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మృతురాలుముని రాజమ్మ చిత్ర పటానికి ఎమ్మెల్యే పుష్పాంజలి ఘటించారు. అక్కడ నుండి వరదయ్య పాలెం మండలం తొండంబట్టి గ్రామానికి చేరుకుని పుష్పమ్మ చిత్ర పటానికి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. అక్కడ నుండి కదూరు గ్రామానికి చేరుకుని మృతురాలు విమలమ్మ కుటుంబాన్ని పరామర్శించి, విమలమ్మ చిత్ర పటానికి శ్రద్ధాంజలి ఘటించారు. చివరగా గుడవారి పాలెం గ్రామానికి చేరుకుని స్వర్ణమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, భరోసా కల్పించారు. ఈ కార్యక్రమాల్లో వరదయ్య పాలెం, కేవీబి పురం మండలాల్లోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




## మొదటి పేజీ తరువాయి

# గాడ్సే సిద్ధాంతాలను మోడీ ప్రోత్సహిస్తున్నాడుసీఎం రేవంత్ రెడ్డి!

చేశామని వెల్లడించారు. రైతులపై భారం తగ్గించేందుకు ప్రభు త్వం చేపట్టిన ఈ నిర్ణయం ఎంతో ఉపయోగపడుతుం దని చెప్పారు. పార్లమెంట్‌లో రాహుల్ గాంధీకి మైక్ ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రజల గొంతుక అయిన ప్రతిపక్ష నాయకుడికి మాట్లాడేందుకు కూడా అవకాశం ఇవ్వకపోవడం ప్రజాస్వామ్యానికి హానిక రమని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రెండు కోట్ల ఉ ద్యోగాలు ఇస్తానని చెప్పారని, కానీ వాస్తవంగా దేశ యువత నిరుద్యోగంతో తల్లడిల్లు తుందని వ్యాఖ్యానించారు. ఆయన పాలనలో దేశానికి అభివృద్ధి కన్నా మోసం ఎక్కువగా జరిగిందని ఆరోపించారు. రాహుల్ గాంధీతో కలిసి గాంధీ పరివారమంతా పనిచేయాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజాస్వా మ్యం, సమానత్వం, నైతికత కోసం పోరాడే నాయకుడిగా రాహుల్ గాంధీని ఆదరించాలని కోరారు. కాగా మోడీ పరివారాన్ని గాడ్సే పరివారంగా అభివర్ణించి తీవ్ర విమర్శలు చేశారు.

# శ్రీనివాసగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి (గుట్ట) దేవాలయంలో వైభవంగా 16 రోజుల పండుగ





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:

పాల్వంచ శ్రీనివాస కాలనీ శ్రీనివాసగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో (గుట్ట) శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వార్షిక కళ్యాణం అనంతరం 16 రోజుల పండుగను ఘనంగా నిర్వహించారు.బుధవారం దేవాలయం అర్చకులు తోలేటి నగేష్ కుమార్, ఆరుట్ల ఫణికుమారాచార్యులు ఆధ్వర్యంలో పుష్పాభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల్లో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు,విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. అర్చకులు పట్టు కండువాతో కొత్వాల ను సత్కరించి,ఆశీర్వచనం తెలిపారు.ఈ సందర్భంగా దేవాలయం కమిటీ సభ్యులను కొత్వాల అభినందించారు. ఈ కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు కందుకూరి రామకృష్ణ,ఊకే భద్రయ్య, ఆరుట్ల లక్ష్మణ్,బండి అంబేద్కర్,ధర్మపురి రాము,కంతాల వెంకన్న,పసుమర్తి వెంకటేశ్వరరావు, మేదరమెట్ల శ్రీను మరియు కాంగ్రెస్ నాయకులు వై.వెంకటేశ్వర్లు,పైడిపల్లి మహేష్,ఉండేటి శాంతివర్ధన్ తదితరులుహాపాల్గొన్నారు.

# రజిత, ఆమె ప్రేమికుడు ఇద్దరినీ ఎన్‌కౌంటర్ చేయండిచెన్నయ్య



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 9

అమీన్‌పూర్ లో ఓ కన్నతల్లి ముగ్గురు పిల్లలను చంపిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అయితే ఈ ఘటనపై రజిత భర్త చెన్నయ్య సంచలన విషయాలు వెల్లడించారు... రజిత నమ్మించి తన గొంతు కోసిందన్నారు. తన పిల్లల్ని వదిలేసి ప్రియుడితో వెళ్లిపోయినా, తాను పిల్లల్ని బంగారం లాగా చూసుకునేవాడినని తెలిపారు పిల్లల్ని చంపినందుకు కనీసం ఆమెకు పశ్చాత్తాపం లేదని. తన భార్యను, శివను ఎన్‌కౌంటర్‌ను చేయాలని చెన్నయ్య వాపోయారు.

# ఐఎన్‌టిఎస్‌ఒ పోటీ పరీక్షలో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

నివాస్ న్యూస్ ప్రతినిధి

భీమడోలు : జాతీయ స్థాయిలో నిర్వహించిన సెకండ్ లెవెల్ ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్(ఐఎన్‌టిఎస్‌ఒ) పోటీ పరీక్షల్లో పాల్గొన్న భీమడోలు శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు పలు అంశాలలో విజేతలుగా నిలిచారని ప్రిన్సిపల్ డి.సోహిని తెలిపారు. ఈ తరహా పోటీలలో పాల్గొన్న విద్యార్థుల్లో 140 మంది వివిధ అంశాలలో విజేతలుగా నిలిచారన్నారు. దీనిలో భాగంగా వీరిలో పలువురు గోల్డ్ మెడల్‌తోపాటు పలు కన్సొలేషన్ బహుమతులను సాధించారని చెప్పారు. పరీక్షలకు పాల్గొన్న వారిలో 14 మంది ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు, 78 మంది కన్సొలేషన్ బహుమతులను దక్కించుకున్నారన్నారు. పాఠశాల నుంచి ఎక్కువమంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి ఉత్తీర్ణులు కావడం వెనుక పాఠశాలలో అమలు చేస్తున్న కరిక్యులమ్ అంశం కారణంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాలకు చెందిన భార్గవ కిరణ్, ముఖేష్ బాబు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన పరిణామం



హైదరాబాద్, నివాస్ న్యూస్ఏప్రిల్ 9

ప్రభాకర్ రావు పాస్ పోర్ట్ రద్దు చేసిన పాస్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా పాస్ పోర్ట్ రద్దు చేసినట్టు హైదరాబాద్ పోలీసులకు సమాచారం అందించిన పాస్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రభాకర్ రావు పై ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే రెడ్ కార్నర్ నోటీసులు జారీ పాస్ పోర్ట్ రద్దు కావడంతో అమెరికాలో ప్రభాకర్ రావుకు గ్రీన్ కార్డు నిరాకరణ అమెరికా కాన్సులేట్, కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ సహకారంతో ప్రభాకర్ రావును ఇండియాకు రప్పించేందుకు స్పీడ్ పెంచిన పోలీసులు

# ఆదాయార్జన శాఖలపై సీఎం చంద్రబాబు సమీక్ష



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 9

కొత్త పాలసీతో 33% పెరిగిన ఎక్సైజ్ శాఖ ఆదాయం మున్సిపల్ శాఖలో ఇంకా రూ.2,500 కోట్ల బకాయిలు సీఎం చంద్రబాబుకు వివరించిన అధికారులు.. పన్ను ఎగవేతలకు ఏఐతో చెక్ పెట్టాలని చంద్రబాబు సూచన సొంత ఆదాయ వనరులు పెరిగితేనే అసలైన వృద్ధి-చంద్రబాబు

# లక్ష్మి నరసింహ స్వామి పార్కును ప్రారంభించిన మంత్రి నారా లోకేష్



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 9

మంగళగిరి ఎస్ఎల్ఎన్ కాలనీలో అభివృద్ధి చేసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి పార్కును మంత్రి నారా లోకేష్ బుధవారం ప్రారంభించారు. 0.35 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ పార్క్ ను రూ.1.06 కోట్లతో అభివృద్ధి చేశారు. ఈ సందర్భంగా లోకేష్ స్థానికులతో మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో దాదాపు 30కి పైగా పార్కులు, చెరువులను దశలవారీగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు.

# మరి కొద్ది గంటల్లో భారత్ కు ముంబై పేలుళ్ల సూత్రధారి



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 9

ముంబై పేలుళ్ల నిందితుడు తహవూర్ రాణాకు అమెరికాలో దారులన్నీ మూసుకుపోయాయి. భారత్‌కు అప్పగించొద్దం టూ వేసిన పిటిషన్లను అమెరికా సుప్రీంకోర్టు తిరస్కరించింది. దీంతో భారత్‌కు అప్పగించేందుకు అమెరికాలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రత్యేక విమానంలో తహవూర్ రాణాను భారత్‌కు



# అక్రమ నిర్మాణాలు ఎక్కువ సక్రమ నిర్మాణాలు తక్కువ














నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారంప్రభుత్వ ఆదాయానికి లక్షల్లో గండి మేడ్చల్ జిల్లా : నాగారం మున్సిపాలిటీ పరిధిలో పలు కాలనీలల్లో నిబంధనలను ఉల్లంఘించి అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు మాత్రం ఇటు వైపు కన్నెత్తి చూడటం లేదనే ఆరోపనలు వినిపిస్తున్నాయి. విచ్చల విడిగా ఆక్రమ నిర్మాణాలు వెలుస్తున్నా అధికా రులు మాత్రం ప్రేక్షకపాత్ర వహిస్తున్నారనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. నాగారం పరిధిలో ఈస్ట్ హనుమాన్ నగర్ లో ప్లాట్ నెంబర్ 70, ఆర్ ల్ నగర్ మరియు విజయపురి కాలనిలతో పాటు మరి ఎన్నో కొనసాగుతున్న నిర్మాణాలపై పర్యవేక్షణ లోపించడంతో పాటు నాయకులే మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నారని విమర్శలున్నాయి. అక్రమ కట్టడాలపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో అనేక ఫిర్యాదులుఅందుతున్నప్పటికీ చర్యలు తీసుకునే దాఖలాలు లేకుండా పోతున్నాయిన్ని స్థానికులువాపోతున్నారు. నాగారం మున్సిపల్ అధికారులు నిర్మాణాధారులకు నోటీసులు ఇచ్చిన లెక్క చేయకుండా అదనపు అంతస్తుల నిర్మాణ పనులు యథేచ్ఛగా పూర్తిచేసుకోవటం అధికారుల పనితీరుకు నిలువెత్తు నిదర్శనమని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోని ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చాలని పలువురు కోరుతున్నారు.

# నేడు సీఎం చంద్రబాబు సొంత ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన

అమరావతి నివాస్ న్యూస్ ఏప్రిల్ 9

సీఎం నారా చంద్రబాబు నాయుడు రాజధాని అమరావతిలో తన సొంత ఇంటి నిర్మాణం పనులకు బుధవారం శంకుస్థాపన చేయనున్నారు. ఈరోజు ఉదయం 8:51 గంటలకు కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. వెలగపూడి సచివాలయం వెనుక ఈ9 రహదారి పక్కనే ఈ ఇంటి నిర్మాణం చేపట్టనున్నారు.తన ఇంటి నిర్మాణం ద్వారా రాజధాని అమరావతికి ఒక భరోసా, నమ్మకంగా ఉండాలని సీఎం చంద్రబాబు నిర్ణయిం చారు. అందులోభాగంగా ఇటీవల అమరావతిలో ఐదు ఎకరాల స్థలాన్ని సీఎం చంద్రబాబు నాయుడు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు భూమి పూజ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబానికి పట్టు వస్త్రాలు సమర్పించాలని గ్రామస్తులు నిర్ణయించారు. రాజధాని ఉద్యమ సమయంలో తమకు నారా భువనేశ్వరి ధైర్యం చెప్పారని గ్రామస్తులు గుర్తు చేసుకున్నారు. అలాగే అదే సమయంలో ఆమె తన గాజులను దానంగా అందజేశారని రైతులు వివరించారు. ఆ కుటుంబానికి తమ గ్రామం ఎంత ఇచ్చినా తక్కువేనని.. ఉడతా భక్తి కింద ఆ దంపతులకు పట్టు వస్త్రాలు




సమర్పిస్తామని వారు పేర్కొన్నారు.2500 గజాల్లో రాజధాని ఇంటి నిర్మాణాన్ని సీఎం చంద్ర బాబు చేపట్టనున్న సంగతి తెలిసిందే. కార్యాలయం, నివాసం లోపాటు కారు పార్కింగ్ తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని సీఎం చంద్రబాబు ఈ ఇంటి నిర్మాణ పనులు చేపట్టనున్నారు.

# తైవాన్‌లో భూకంపం..

## రిక్టర్ స్కేల్‌పై 5.0 తీవ్రతతో ప్రకంపనలు!

హైదరాబాద్ నివాస్ న్యూస్

ఏప్రిల్ 9 వరుస భూకంపాలు తైవాన్‌ను వణికించాయి. దాంతో రాజధాని తైపీ సిటీలో భయానక వాతావ రణం నెలకొన్నది. రిక్టర్ స్కేల్‌పై 5..0 తీవ్రతతో భూకంపం సంభవించిన ట్లుగా ఆ దేశ వాతావరణ శాఖ పేర్కొంది. భూకంపంతో తైపీలో కొద్ది సెకన్ల పాటు భూమి కంపించగా.. జనమంతా భవనాల నుంచి బయటకు పరుగులు తీశారు. రిక్టర్ స్కేల్‌పై 5 తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయని యూఎస్ జియోలాజికల్ సర్వే ప్రకారం తెలిపింది. ఈశాన్య తీరంలోని యిలాన్‌కు ఆగ్నేయంగా 21 కిలోమీటర్లు దూరం.. భూమికి 69 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం గుర్తించినట్లు పేర్కొంది. ఈ నెల ఈ నెల 3, 4 తేదీల్లోనూ భూకంపాలు వచ్చిన విషయం తెలిసిందే. మార్చి 28న థాయిలాండ్, మయన్మార్‌లో భారీ భూకం పం విధ్వంసం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటనలో వేలాది మంది మృతి చెందాడు. 7.7 తీవ్రతతో వచ్చిన భూకంపం తీవ్ర నష్టాన్ని కలిగించింది. అనేక ప్రాంతాల్లో విద్యుత్, టెలిఫోన్ సేవలకు అంతరా యం కలిగించింది. రోడ్లు, వంతెనలు దెబ్బతిన్నాయి. భూకంపంలో మరణించిన వారి సంఖ్య 3,600 కు చేరిందని.. 5,017 మంది గాయపడ్డారని సైనిక ప్రభుత్వ



ప్రతినిధి మేజర్ జనరల్ జా మిన్ తున్ తెలిపారు. 160 మంది గల్లంతయ్యారు. 20 దేశాల నుంచి 1,738 మంది సిబ్బంది సహాయక చర్యల్లో మాకు సహాయం చేస్తున్నారని మయన్మార్ తెలిపింది. 653 మంది ప్రాణాలతో బయటపడిన వారిని గుర్తించి సహాయం అందించేందుకు సిబ్బంది సహకారం అందించార న్నారు.

# రెపో రేట్లు తగ్గించిన ఆర్బీఐ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 9**

భారత రిజర్వ్ బ్యాంకు బుధవారం దేశ ప్రజలకు మరోమారు తీపి కబురు చెప్పింది. ఇప్పటికే గత త్రైమాసిక సమీక్షలో భాగంగా 3 నెలల క్రితం వడ్డీ రేట్లను తగ్గించిన రిజర్వ్ బ్యాంకు తాజాగా బుధవారం నాటి త్రైమాసిక సమీక్షలోనూ వడ్డీ రేట్లను మరింతగా తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. రెపో రేటును గతంలో 0.25 శాతం తగ్గించిన సెంట్రల్ బ్యాంకు ఈ సారి కూడా అదే వైఖరిని కొనసాగించింది. బుధవారం నాటి సమీక్షలో రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఫలితంగా రెపో రేటు తాజా తగ్గింపు తర్వాత 6 శాతానికి పరిమితమైంది. రెపో రేటు తగ్గితే సాధారణంగా వడ్డీ రేట్లు తగ్గుతాయి కదా. ఇదివరకే ఓ మోస్తరు వడ్డీ రేట్లు తగ్గగాతాజా నిర్ణయంతో ఆ వడ్డీ రేట్లు మరింతగా తగ్గనున్నాయి. ప్రత్యేకించి తాజా రెపో రేటు తగ్గింపు కారణంగా గృహ రుణాల వడ్డీ రేట్లు భారీగానే తగ్గే అవకాశాలున్నట్లు సమాచారం. ఆర్బీఐ తాజా నిర్ణయంతో గృహ రుణాల వడ్డీ రేట్లు 8 శాతం కంటే దిగివస్తాయన్న విశ్లేషణలు సాగుతున్నా యి. అదే సమయంలో సాధారణ రుణాల వడ్డీ రేట్లలోనూ తగ్గుదల ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. రెండు వరుస త్రైమాసి కాల్లో రెండు పర్యాయాలు రెపో రేటును 0.25 మేర తగ్గించిన ఆర్బీఐ వడ్డీ రేట్లు దిగి రావడానికి దోహదం చేసిందని చెప్పాలి. మొన్నటిదాకా రిజర్వ్ బ్యాంకు గవర్నర్ గా శక్తికాంత దాస్ కొనసాగితే ఆయన గవర్నర్ గా ఉన్నంత కాలం రెపో రేటు దగ్గిన దాఖలానే కనిపించలేదు. దాస్ హయాంలో ఎప్పుడు ఆర్బీఐ త్రైమాసిక సమీక్ష జరిగినా వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు లేదన్న వార్తలే వినిపించాయి. అయితే 3 నెలల క్రితం దాస్ స్థానంలో రాజీవ్ మల్హోత్రా రిజర్వ్ బ్యాంకు గవర్నర్ గా పదవీ బాధ్యతలు చేపట్టారు. వచ్చీ రావడంతోనే తన తొలి త్రైమాసికంలోనే రెపో రేటును 0.25 తగ్గించి అందరినీ ఆశ్చర్యానికి గురి చేసిన మల్హోత్రా తన రెండో త్రైమాసిక సమీక్షలోనూ అదే జోరును కొనసాగించారు. వడ్డీ రేట్లను తగ్గించడం ద్వారా మరింత మేర రుణాలను విడుదల చేస్తూ బ్యాంకులు మరింత మేర ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంది. అదే సమయంలో జనానికి కూడా మరింత మేర రుణాలు అందుబాటులోకి వస్తాయి. వెరసి ఆర్థిక వ్యవస్థ పుంజుకునే అవకాశం ఉంది.

# ఐదుగురు కొడుకులు ఉన్న అనాధగ రోడ్లమీద పడి ఉన్న వృద్ధురాలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 9**

ఐదుగురు కొడుకులున్నా అనాధగా రోడ్ల మీద పడి ఉన్న 90 ఏండ్ల వృద్ధురాలు ఆహారం లేక ఎముకలు తేలి నిస్సహాయ స్థితిలో కుటుంబసభ్యుల కోసం ఎదురు చూస్తున్న వృద్ధురాలు నా మనవడు ఇక్కడ వదిలేసి వెళ్ళాడు..ఇప్పటివరకు తిరిగి రాలేదు అంటూ కన్నీరు మున్నీరైన వృద్ధురాలు నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన కాశమ్మ సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి ముందు రోడ్డుపై దయనీయ స్థితిలో పడిఉంది, దయతలచి ఆమెకు నీళ్ళు, భోజనం పెడుతున్న స్థానికులు ప్రభుత్వ అధికారులు దయ తలిచి ఆమెను ఆదుకోవాలని కోరుతున్న స్థానికులు

# ఎంపీడీవోకార్యాలయంలో ఇవ్వలసిన ధృవీకరణ పత్రాలు ఏంటో మీకు తెలుసా?




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 9**

రాజీవ్ యువ వికాస్ యోజన పథకం కు అప్లికేషన్ పెట్టిన వారు అప్లికేషన్ తో సహా ఇతర జిరాక్స్ కాపీలను ఎంపీడీవో కార్యాలయంలో ఇవ్వగలరు.అప్లికేషన్ ఫామ్ ఆధార్ కార్డ లిపాన్ కార్డుస్టడీ లికుల ధ్రువీకరణ పత్రం అకౌంట్ బుక్ మరిన్ని పూర్తి వివరాలకు మీకు దగ్గరలో ఉండే మీ సేవ సెంటర్ లేదా నేరుగా ఎం పి డి ఓ కార్యాలయంలో సంప్రదించగలరు...

# కామారెడ్డి లో మరోసారి బట్టబయలైన కల్తీకల్లు బాగోతం

## ప్రాణాలు పోతున్న పట్టించుకోరా?



**కామారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 09**

కామారెడ్డి జిల్లాలో మరోసారి కల్తీకల్లు కలకలం రేపింది. గాంధారి మండలం గౌరారంలో కల్తీకల్లు తాగి 30 మంది అస్వస్థకు గుర య్యారు. అందులో ఆరుగు రి పరిస్థితి సీరియస్‌గా ఉంది. బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. కామారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ ఐసీయూలో ఆరుగురు బాధితులు చికిత్స పొందుతున్నారు. గౌరారంలోని కల్లు దుకా ణంలో కల్లు తాగిన వారు వింతగా ప్రవర్తిస్తున్నారు. కుస్తీ పోటీల సందర్భంగా గౌరారం గ్రామానికి చెందిన గ్రామస్తులు కల్లు తాగారు. కల్లు దుకాణంపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. మంగళవారం కూడా కామారెడ్డి జిల్లాలో కల్తీకల్లు కలకలం రేపిన విషయం తెలిసిందే. నస్రుల్లాబాద్ మండలం దుర్కి గ్రామం లోని ఓ కల్లు దుకాణంలో కల్తీకల్లు తాగిన 22 మంది వింతగా ప్రవర్తించారు. అందరూ పిచ్చి పిచ్చిగా ప్రవర్తిస్తుండటంతో కుటుం బసభ్యులు బాన్సువాడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. బాధితుల్లో నస్రుల్లాబాద్ మండలంలోని అంకోల్, సంగెం, హాజీపూర్, దుర్కి గ్రామాలకు చెందిన వారు ఉన్నారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో.. నిజామాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. కల్తీ కల్లు కేసు ఘటన వెలుగు చూడటంతో ఎక్సైజ్ అధికారులు కేసు నమోదు చేశారు.

# తెలంగాణకు వన్నె తెచ్చేలా మిస్ వరల్డ్ పోటీలు

## స్వాగత ఏర్పాట్ల పరిశీలనలో పర్యాటకశాఖ కార్యదర్శి స్మిత సబర్వాల్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 9**

తెలంగాణ అతిథ్యానికి వన్నె తెచ్చేలా మిస్ వరల్డ్ పోటీలు ఉండాలని తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మిత సబర్వాల్ అధికారులకు దిశనిర్దేశం చేశారు. పోటీల్లో పాల్గొనే రూప దర్శినులకు నగరం లో స్వాగతం ఏర్పాట్లు పై మంగళవారం సాయంత్రం చార్మినార్ సమీప చౌమోహల్లా ప్యాలెస్ లో సమీక్ష నిర్వహించారు. వచ్చే నెల మే 7 నుంచి 31 వరకు 72వ మిస్ వరల్డ్ పోటీలు తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో జరగనున్నాయి,ఈ పోటీల్లో 120 దేశాలకు చెందిన మోడల్స్? పాల్గొంటారు. వారు మే 6, 7న హైదరా బాద్‌కు చేరుకుంటారు. దీంతో వారి రాక సందర్భం గా చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్, చౌమొహల్లా ప్యాలెస్ లో వెల్కమ్ డిన్నర్ ఉంటుం ది. వీటి ఏర్పాట్ల కోసం టూరిజం, జీహెచ్ఎంసీ, హెరిటేజ్, పోలీస్ ఆఫీసర్ల తో ప్యాలెస్ లో క్షేత్రస్థా యిలో పర్యటించారు. వెల్కమ్ డిన్నర్ లో తెలంగాణ టూరిజం బ్రాండ్ ఇమేజ్ అనుగుణంగా ఏర్పాట్లను చేయాలని స్మితా సభర్వాల్ అధికా రులకు సూచించారు. 120 మంది మోడల్స్? తో పాటు సుమారు 400 మంది ప్రతినిధులు, ఫోటోగ్రాఫర్లు, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులు పాల్గొంటారు. ఈవెంట్? ప్రారంభం నుంచి చివరి వరకు పర్యాటక ప్రత్యేకతలు చాటేలా కార్యక్రమాలు రూపొందిం చేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్యాలెస్ లో ఫోటోషూ ట్ కోసం సీటింగ్ ఏర్పాట్లు, లైవ్ మ్యూజిక్ కాంటెస్ట్, సూఫీ మ్యూజిక్, కవ్వాలీ సంగీత ప్రదర్శన, తెలంగా ణ సాంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా 20 నిమిషాలు పాటు సాంస్కృ తిక కార్యక్రమాలు నిర్వహించేలా కార్యక్రమాన్ని రూపొం దించాలని, సూచించారు.

# గ్రామ అభివృద్ధి కమిటీల ఆగడాలను అరికట్టాలి

**నివాస్ న్యూస్ ప్రతినిధి** ఎ కోటగిరి : గ్రామ అభివృద్ధి కమిటీల ఆగడాలను అరికట్టాలని, గౌడ కులస్తులకు అవమానించిన గ్రామ అభివృద్ధి కమిటీ పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర గీత పని వారాల సంఘం రాష్ట్ర కార్యదర్శి విఠల్ గౌడ్ డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల మండలం తాళ్లరాంపూర్ గ్రామంలో గౌడ కులస్తులపై గ్రామ అభివృద్ధి కమిటీ దౌర్జన్యాలకు నిరసనగా బుధవారం కోటగిరి మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట గీత పని వాళ్ల సంఘం ఆధ్వర్యంలో గౌడ కులస్తులు ధర్నా చేప్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి విట్టల్ గౌడ్ మాట్లాడుతూ తాళంపు గ్రామంలో కులవృత్తి ని నమ్ముకొని 15 కుటుంబాల జీవనం కొనసాగిస్తున్నాయని రోజువారి గా చెట్లు గీసుకొని కల్లు అనుకుంటున్నారు. అలాంటి వారిపై విడిసికీ డబ్బులు ఇస్తే నే కల్లు అమ్మాలని హుకుం జారీ చేస్తూ తరచూ గౌడ కులస్తులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీరామనవమి సందర్భంగా కుంకుమార్చన కార్యక్రమానికి గౌడ ఆడబిడ్డలు మందిరానికి వెళ్తే మీరు లోపలికి రావద్దని, ఇది గ్రామ అభివృద్ధి కమిటీ ఆదేశాలని ఆడబిడ్డలను మందిరం నుండి పూజారి పంపించడం ఇది సమాజానికి సిగ్గుచేటు అన్ని మండిపడ్డారు. విడిసి పై పీడీ యాక్ట్ చట్టం తీసుకురావాలని వీడీసీ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# టీటీడీ టికెట్లు వాట్సాప్‌లో ఇలా చిటికెలో బుక్ చేసుకోండి స్టెప్ బై స్టెప్

**తిరుమల నివాస్ న్యూస్ ఏప్రిల్ 9**

ఆంధ్రప్రదేశ్ సర్కారు వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభించి అనేక రకాల సేవలను అందిస్తున్న విషయం తెలిసిందే. క్రమంగా మరిన్ని సేవలను ఇందులో చేర్చుతున్నారు. తాజాగా, టీటీడీకి సంబంధించి నాలుగు సేవలను వాట్సాప్ గవర్నెన్స్‌లో అందుబాటులోకి తెచ్చారు. స్లాటెడ్ సర్వదర్శన టోకెన్ సెంటర్స్ సమాచారంతో పాటు ప్రస్తుతం ఎన్ని టికెట్లు అందుబాటులో ఉన్నాయి? సర్వ దర్శనం క్యూలైన్ ఏ మేరకు ఉంది? శ్రీవారి దర్శనానికి ఎన్ని గంటలు పడుతోంది? శ్రీవాణి టికెట్లకు సంబంధించిన సమాచారం వంటివి దీని ద్వారా భక్తులు తెలుసుకోవచ్చు. రూమ్స్ కోసం డిపాజిట్ రీఫండ్ వివరాల వంటి సమాచారం కూడా అందుకోవచ్చు. టికెట్లు ఇలా బుక్ చేసుకోవచ్చు..





9552300009 వాట్సాప్ నంబర్‌ను మీ మొబైల్‌లో సేవ్ చేసుకోండి.వాట్సాప్ తెరిచి ఆ నంబర్‌కు "హాయ్" మెసేజ్ పంపండి. మీకు కావాల్సిన సేవలను ఎంచుకోండి అందుబాటులో ఉన్న ఆప్షన్ల నుంచి "ఆలయ బుకింగ్ సేవలు" ఎంచుకోండి. దర్శన టిక్కెట్లు, సేవా రిజర్వేషన్లు, వసతి, ఇతర సేవలను బుక్ చేసుకోవడానికి చాట్‌బాట్ సూచనలు ఇస్తుంది. స్లాటెడ్ సర్వదర్శనంతో పాటు సర్వ దర్శనం, శ్రీవాణి కౌంటర్ స్టేటస్ డిపాజిట్ రీఫండ్ లైవ్ స్టేటస్ ఆప్షన్లు ఉంటాయి. వాట్సాప్‌లో బుకింగ్ వివరాలను అందుకుంటారు. దాన్ని డౌన్‌లోడ్ చేసి ప్రింట్ తీసుకోండి.

# అగ్రిగోల్డ్ ఆస్తులు వేలం వేయడానికి రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**

ఏప్రిల్ 9 స్పెషల్ కోర్టు ఏలూరు వారి ఉత్తర్వులను అనుసరించి అగ్రిగోల్డ్ ఆస్తులను వేలం వేయడానికి ప్రభుత్వం రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్ర స్థాయి కమిటీకి చైర్మన్ గా చీఫ్ సెక్రటరీ వ్యవహరించనున్నారు. జిల్లా స్థాయి కమిటీలు విధులు అగ్రిగోల్డ్ ఆస్తులు ఎక్కడ ఉన్నాయెూ పరిశీలించాలి. సంబంధిత సబ్ రిజిస్ట్రార్ల నుండి భూముల విలువ సేకరించాలి. అధీకృత సంస్థల నుండి సరసమైన మార్కెట్ ధర సేకరించాలి అగ్రిగోల్డ్ భూములు రెవెన్యూ రికార్డుల్లో మ్యుటేషన్ చేయాలి.



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Home Department – Constitution of State and District level Committees to auction the Agri Gold properties and other proceedings as per the orders of Spl. Court, Eluru – Orders – Issued.

HOME(GENERAL.A)DEPARTMENT

G.O.RT.No. 519 Dated: 09-04-2025

Read:

From the From the DGP, CID, AP, C.No. 1551/EOW,C.13/CID-AP/2015-25, Dated: 03.03.2025 & 28.03.2025.

****

ORDER:-

In the reference read above, the Director General of Police, Crime Investigation Department, Andhra Pradesh has requested to Constitute of State and District level Committees to auction the Agri Gold properties and other proceedings as per the orders of Spl. Court, Eluru.

2. Accordingly, Government after careful examination, hereby constitute a State Level Committee headed by the Chief Secretary as Chairman with the following members:

| | | |
|---|---|---|
| 1. | Secretary, Information & Public Relations | : Member |
| 2. | Secretary, Information Technology Department | : Member |
| 3. | Inspector General, Stamps & Registrations | : Member |
| 4. | Special Secretary, Municipal Administration and Urban Development | : Member |
| 5. | Sri Ch. Dwaraka Tirumala Rao, IPS (Retd.) | : Member |
| 6. | Director General of Police, Crime Investigation Department, AP | : Convenor |
| 7. | Sri T. Kutumba Rao, is designated as the Financial Expert for the evaluation and auction of Agri Gold properties and other related proceedings. | |
| 8. | Authorized person of M/s. Agrigold Farm Estates India Private Ltd., as directed by the Hon'ble Spl. Court, Eluru. | |

(P.T.O.)

::2::

District Level Committee:

1. Joint Collector/Revenue Divisional Officer.
2. District Registrar.
3. District Public Relation Officer.
4. District IT officer-E-auctions.
5. Addl. S.P/DSP, CID, AP
6. A.O, MAUD for Urban
7. Authorized person of M/s. Agrigold Farm Estates India Private Ltd., as directed by the Hon'ble Spl. Court, Eluru.

3. The District Level Committee shall attend the following task:

1. Physical verification of the properties
2. Collect the valuation of the properties from concerned SROS
3. Collect Fair market price from authorized agency.
4. Mutation of Agri gold lands in Revenue records,

4. The State Level and District Levels Committees shall take further necessary action in the matter.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

KUMAR VISHWAJEET
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
The Officers of the Committees
Copy to:-
The P.S. to Chief Secretary to Government, Andhra Pradesh
The P.S. to Principal Secretary to Government, Home Department
The P.S. to Director General of Police, CID, Andhra Pradesh.
Sri Ch. Dwaraka Tirumala Rao, IPS (Retd.).
Sri T. Kutumba Rao, is designated as the Financial Expert
SF/SC.

//FORWARDED::BY ORDER//

SECTION OFFICER

# సైబర్ సెక్యూరిటీ భారత్‌లో పాత సిమ్ కార్డుల స్థానంలో కొత్తవి, త్వరలోనే కేంద్రం కీలక నిర్ణయం

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 9**

దేశ వ్యాప్తంగా సిమ్ కార్డులను కొత్త సిమ్ కార్డులతో రీప్లేస్ అవకాశాలు కనిపిస్తున్నాయి. చైనాకు చెందిన చిప్ సెట్‌లు వినియోగదారుల సమాచారం సేకరించే అవకాశం ఉందని దేశంలోని టాప్ సైబర్ భద్రతా సంస్థ దర్యాప్తులో గుర్తించారు. ఇదే విషయాన్ని ఇద్దరు అధికారులు అనధికారికంగా చెప్పడంతో త్వరలో జరగబోయే మార్పులపై చర్చ జరుగుతోంది. నేషనల్ సైబర్ సెక్యూరిటీ కోఆర్డినేటర్ (ఎన్ సి ఎస్ సి), హోం మంత్రిత్వ శాఖ చేపట్టిన దర్యాప్తులో జాతీయ భద్రతా సమస్యకు సిమ్ చిప్ సెట్ కారణం అవుతాయని గుర్తించినట్లు అధికారులు పేర్కొన్నారు. మొదటి దశలో భాగంగా మొబైల్ ఫోన్‌లలో పాత సిమ్. కార్డులను మార్చే అవకాశం ఉంది. చట్టపరమైన సవాళ్లను దృష్టిలో ఉంచుకుని, సాధ్యాసాధ్యాలపై ప్రభుత్వం



యోచిస్తోంది. టెలికాం సంస్థలైన భారతి ఎయిర్‌టెల్ లిమిటెడ్, వోడాఫోన్ ఐడియా లిమిటెడ్, రిలయన్స్ జియో ఎగ్జిక్యూటివ్‌లు, టెలికమ్యూనికేషన్స్ శాఖల అధికారులతో ఇటీవల సమావేశాలు నిర్వహించింది. ఎన్ సి ఎస్ సిహోం మంత్రిత్వ శాఖ, డ్యూటీ టెలికాం ఆపరేటర్లకు ఇమెయిల్ చేసిన ప్రశ్నలకు ఇంకా సమాధానం రాలేదు.

# గోండు యోధుడు రాంజీ165 వర్ధంతి టిబిఎన్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు

**నూ గూరు వెంకటాపురం నివాస్ న్యూస్ ఏప్రిల్ 9**

వెంకటాపురం మండలంలో కేంద్రంలో రాంజీ గోండు 165 వ వర్ధంతి టి బి ఏ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు బుధవారం తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం టీ.బీ.ఏ.ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రాంజీ గోండ్ 165 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు ఈ వర్ధంతి కార్యక్రమానికి టీబీఏఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్రరావు పాల్గొని రాంజీ గోండు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర పోరాటంలో ఆదివాసీల కోసం ఉద్యమించిన భారతదేశ ఆదివాసి తొలి తరం పోరాట నాయకులు రాంజీ గోండు అని ఆయన కొనియాడారు ఆయన 1836 సంవత్సరం నుండి 1860 సంవత్సరం వరకు ఆదివాసీల ఆత్మగౌరవం ఆదివాసీల భూభాగం ఆదివాసీల పై జరుగుతున్న అరాచకాలపై బ్రిటీష్ ప్రభుత్వం పై గెరిల్లా పోరాటాన్ని ఆదివాసీల సైన్యంతో కలసి రాంజీ గొండ్ తీవ్రమైన పోరాటం చేసి ఏప్రిల్ 9న 1860 ఆయన వెయ్యి ఊడల




మరి చెట్టు ఉరితాడును ముద్దాడిన మహావీరుడని ఆయన అన్నారు నేటి యువత ఆదివాసి తొలితరం ఉద్యమ నాయకులను పోరాటస్పూర్తిగా తీసుకొని పాలక ప్రభుత్వాలపై ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాలపై ఆదివాసీల హక్కులు చట్టాలు పరిరక్షణకై ఉద్యమించాల్సినటువంటి అవసరం ఉందని ఆయన అన్నారు ఈ సమావేశంలో వెంకటాపురం మండల టి బి ఏ ఎస్ మండల అధ్యక్షులు తాటి లక్ష్మణ్ రావు ప్రధాన కార్యదర్శి కోరం ప్రసాద్ ఉండం రామచంద్ర ప్రసాద్ పొడెం రాజేష్ పూనెం పవన్ కుమార్ కంతి విజయ్ తదితరులు పాల్గొన్నారు

# సింగరేణిలో జీఎం సివిల్ ఆదేశాలు బేఖాతరు ?

రామవరం, ఏప్రిల్ 09 :**నివాస్ న్యూస్ ప్రతినిధి** రోజురోజుకి పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా పనివేళలు మార్చాలంటూ సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టర్ పారిశుధ్య కార్మికులు జనరల్ మేనేజర్ సివిల్ టి.సూర్యానారాయణకు విజ్ఞప్తి చేయగా ఆయన సానుకూలంగా స్పందించారు. సింగరేణి వ్యాప్తంగా హౌస్ కీపింగ్, పారిశుధ్య కార్మికులు సుమారు 3 వేల మంది ఉంటారని, ఇప్పటికే మణుగూరు, కొత్తగూడెం కార్పొరేట్, కొత్తగూడెం ఏరియా, ఇల్లందు ప్రాంతాల్లో పనిచేస్తున్న వారి నుండి వచ్చిన అభ్యర్థన మేరకు నేటి (బుధవారం) నుండి ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకే విధుల నిర్వహణ ఉంటుందని వెల్లడించారు. కాగా సింగరేణి కొత్తగూడెం ఏరియాలో సివిల్ జనరల్ మేనేజర్ ఆదేశాలు బేకాతర్ చేస్తున్నారా? లేక సమన్వయ లోపం వల్ల పొరపాటు జరిగిందా? తమని కాదని పై అధికారుల వద్దకు వెళ్లి పని చేయించుకుంటారా అనే అక్కసా? ఏమో తెలియదు కానీ రోజంతా విధులు నిర్వర్తించాల్సిందేనని ఏజీఎం పారిశుధ్య



కార్మికులను ఆదేశించారు. దీంతో కూత వేటు దూరంలో ఉన్న కార్పొరేట్‌లో ఉదయం 6 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విధులు నిర్వహించేలా అనుమతించారని, తమకెందుకు అనుమతి తెలుపరని పారిశుద్ధ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు సమన్వయంతో పనిచేసి పారిశుధ్య కార్మికుల ఆవేదనను అర్థం చేసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# రేణిగుంట కాట్పాడి రైల్వే లైన్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 9

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహిం చిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ఈరోజు జరిగిన ఈ సమావేశంలో దేశంలోని అన్ని రాష్ట్రాలకు సంబంధించిన అనేక ప్రాజెక్టులపై చర్చించి వాటికి అనుమతులిచ్చారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రాజెక్టులకు పెద్దపీట వేసింది కేంద్రం. ఇందులో భాగంగా ఎప్పుడు నుంచో పెండింగ్‌లో ఉన్న రేణిగుంట–కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్ ప్రాజెక్ట్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రేణిగుంట– కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్ ప్రాజెక్ట్ కోసం కేంద్రం రూ.1,332 కోట్ల భారీ నిధులను మంజూరు చేసింది. ఈ సందర్భంగా ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టు వల్ల తిరుపతి, శ్రీకాళహస్తి, చంద్రగిరి కోట వంటి ప్రముఖ యాత్రా క్షేత్రాలకు వచ్చే లక్షలాది భక్తులకు ప్రయోజనం కలగనుందని.. అలాగే తిరుపతి, వెల్లూరు ప్రాంతాలు వైద్య, విద్య రంగాలలో హబ్ లుగా ఉండడం వల్ల స్థానికులకు, విద్యార్థులకు, రోగులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యాలు అందనున్నాయి. ఇక ఈ ప్రాజెక్టులో భాగంగా 17 మెజర్ వంతెనలు, 327 మైనర్ వంతెనలు, 7 పై వంతెనలు, 30 అండర్‌పాస్ వంతెనలు నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ డబ్లింగ్ పనులు పూర్తి అయితే, రోడ్డుమార్గం మీద రద్దీ తగ్గి, రైలు మార్గం ఎక్కువ ఉపయోగిస్తారని తెలిపారు. దీని వల్ల 20 కోట్ల కిలోల కార్బన్‌డయాక్సైడ్ ఉద్గారం తగ్గుతుందని, అలాగే 4 కోట్ల లీటర్ల డీజిల్ పొదుపు అవుతుందని మంత్రి అశ్వి నీ వైష్ణవ్ వెల్లడించారు. ఇప్పటికే సర్వే పనులు పూర్తవడంతో, కేంద్ర కేబినెట్ నుంచి అధికారిక ఆమోదం లభించటం ఈ ప్రాజెక్టును వేగంగా అమలు చేసే దిశగా సాగనుంది.

# హాస్యనటుడు సప్తగిరి తల్లి మృతి



హైదరాబాద్నినివాస్ న్యూస్ ఏప్రిల్ 9

టాలీవుడ్ కమెడియన్, హీరో సప్తగిరి ఇంట్లో విషాదం చోటు చేసుకుంది. సప్తగిరి తల్లి చిట్టెమ్మ మంగళవారం (ఏప్రిల్ 8) నాడు కన్నుమూశారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె మంగళవారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఈ మేరకు సప్తగిరి సోషల్ మీడియాలో ఈ విషయాన్ని ప్రకటించారు. బుధవారం నాడు తిరుపతిలో తన తల్లి అంత్యక్రియలు జరుగుతాయని తెలిపాడు. సప్తగిరికి తీరని లోటు కలిగిందని, అమ్మ ఆత్మకు శాంతి చేకూరాలి అంటూ నెటిజన్లు, సెలెబ్రిటీలు సంతాపాన్ని ప్రకటిస్తు న్నారు. సప్తగిరి ప్రస్తుతం కమెడియన్‌గా ఎక్కువ సినిమాల్ని చేయడం లేదు. హీరోగా నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తున్నాడు. కానీ ఆ దిశగా చేసిన ప్రయత్నాలేవీ కూడా అంతగా ఫలితాన్ని ఇవ్వడం లేదు. హీరోగా ట్రై చేసిన ప్రతీ సారి ఎదురు దెబ్బే తగులుతోంది. ఈ సారి పెళ్లి కాని ప్రసాద్ అనే సినిమాతో వచ్చాడు. గత నెలలో రిలీజ్ అయిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఏ మాత్రం ప్రభావాన్ని చూపించలేక చతికిలపడిపోయింది.

# కడియం శ్రీహరి వి / ఎస్ పల్లా రాజేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, నివాస్ న్యూస్ ఏప్రిల్ 09

మా పార్టీ కండువా మీద, కేసీఆర్ పేరు మీద గెలిచి, పదవులు పైసల కోసం వేరే పార్టీకి పోయిన నువ్వు మా నీతి, నిజాయితీల గురించి మాట్లాడుతావా? చీము, నెత్తురు ఉంటే నిరూపించమని అడిగినవ్ కదా, నీ అండ దండలతో అక్రమాలకు పాల్పడుతున్న నీ ఆంధ్రా అల్లుడి భాగోతం మొత్తం నిరూపిస్తాము. దేవునూరులో అటవీ భూముల పక్కన 24 ఎకరాల భూమిని ఒక నెల రోజుల కింద నీ బినామీ పేరు మీద కొనలేదా? ఆ భూమికి రోడ్డు వేసుకోవడానికి, పక్కన భూమి వాళ్లను బెదిరించావా లేదా? నీ అధికార అహంకారం, నీ బిడ్డ ఎంపీ పదవిని అడ్డం పెట్టుకోని, నీ ఆంధ్రా అల్లుడు పోలీసు రిక్రూట్మెంట్లు ఎలా చేస్తున్నాడు, రెవెన్యూ అధికారులను గుప్పెట్లో పెట్టుకోని నీ కుటుంబం చేస్తున్న దౌర్జన్యాలను మొత్తం ప్రజల ముందు పెడతాం బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిబి



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 9

సింగపూర్ హాస్పిటల్ లో కోలుకుంటున్న పవన్ తనయుడు.

# మాజీ సీఎం జగన్ వ్యాఖ్యలపై పోలీస్ సంఘం సీరియస్



రామగిరి నివాస్ న్యూస్ ఏప్రిల్ 09

రామగిరి పర్యటనలో మాజీ ముఖ్యమంత్రి,వైసిపి అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలను పోలీసు అధికారుల సంఘం ఖండించింది. పోలీసులను బట్టలూడదీసి నిలబెడతామనడం గర్హనీయమని పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు విమర్శించారు. మాజీ సిఎంగా జగన్ చేసిన వ్యాఖ్యలపై సభ్యసమాజం ఆలోచించాలన్నారు. బట్ట లూడదీసి నిలబెట్టడానికి ఇదేమైనా ఫ్యాషన్ షోనా? తీవ్ర ఒత్తిడి ఉన్న మాపై ఇలాంటి వ్యాఖ్యలు సరికాదు. అన్నారు. ఈ వ్యాఖ్యల్ని జగన్ తక్షణమే వెనక్కి తీసుకుని క్షమాపణలు చెప్పాలి. లేదంటే న్యాయపోరాటం చేస్తాం" అని శ్రీనివాసరావు హెచ్చరించారు.

# హయత్ నగర్ లో వ్యక్తి మృతదేహం లభ్యం

హైదరాబాద్, నివాస్ న్యూస్ ఏప్రిల్ 9 రిలయన్స్ డిజిటల్ షోరూమ్ వద్ద రక్తం మడుగులో పడి ఉన్న మృతదేహం.. హయత్ నగర్ ముద్దిరాజ్ కాలనీకి చెందిన నగేష్ గా గుర్తింపు.. నగేష్ హత్య చేసి మృదేహాన్ని పడేశారా... లేదా అక్కడే హత్య చేశారా అని అనుమానాలు.. మృతుడి తలకు, చేతులకు, కాళ్లకు కత్తి గాయాలు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ఉస్మానియా హాస్పిటల్ కు మృతదేహం తరలింపు... క్లూస్ టీమ్ తో దర్యాప్తు చేస్తున్న పోలీసులు... నగేష్ భార్య శిరీష నిన్న ఆత్మహత్య భార్య ఆత్మహత్య చేసుకోవడంతో భర్త నగేష్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు. పోలీసుల అదుపులో ఉన్న నగేష్ ను రాత్రి జామీను మీద బయటికి తీసుకొచ్చిన బంధువులు.. శిరీష ఆత్మహత్యతో భర్త నగేష్ పై ఆగ్రహంతో మృతిరాలి బంధువులు హత్య



చేశారా.? భార్య ఆత్మహత్యతో నగేష్ ఆత్మహత్యా చేసుకున్నాడా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్న పోలీసులు

# జగిత్యాలలో కాంగ్రెస్ ఎమ్మెల్యే / కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్సీ



కరీంనగర్, నివాస్ న్యూస్ ఏప్రిల్ 9

కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే సంజయ్ మధ్య మాటల యుద్ధం ఎమ్మెల్యే సంజయ్ పదేళ్లు బీఆర్ఎస్ పార్టీలో అధికారం అనుభవించి.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇందులోకి వచ్చాడు గత పదేళ్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను వేధించి, ఇప్పుడు అదే కాంగ్రెస్ కార్యకర్తలపై పెత్తనం చెలాయిస్తున్నాడు – కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నేనింకా కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం తీసుకోలేదు.. జీవన్ రెడ్డికి నా మీద ఎందుకంత అసహనం నాకు ఇదే చివరి ఎన్నికలు అన్న జీవన్ రెడ్డి 2023లో ఎందుకు పోటీ చేశాడు కాంగ్రెస్ ఎమ్మెల్యే సంజయ్

# ఘనంగా ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి

ములుగు నివాస్ న్యూస్ ఏప్రిల్ 9

బుధవారంరోజు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి సూచనల మేరకు ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగపేట మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు బోడ జయరాజ్ ఆధ్వర్యంలో ఈరోజు మంగపేట మండల కేంద్రం లోని వైస్సార్ విగ్రహం వద్ద ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిధిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి విచ్చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో. జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, మండల కార్యదర్శి ఎంపెల్లి సమ్మయ్య, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్



నాయకులు. పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎంపెల్లి వీరస్వామి, ఎడ్ల నరేష్, యూత్ గౌరవ అధ్యక్షుడు జంగం భానుచందర్,పల్లె శోభన్, కాటూరి నాగయ్య,చందా మల్లయ్య, దాసరి ఎల్లయ్య, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 9 రాంజీ గోండ్ అమరత్వానికి 161 ఏండ్లు

హైదరాబాద్, నివాస్ న్యూస్ ఏప్రిల్ 9

స్వాతంత్రానికి పూర్వం ఈ దేశాన్ని, ఆంగ్లేయులు పరిపాలిస్తున్న రోజులవి. అడవిబిడ్డలైన ఆదివాసులు బుక్కెడు బువ్వ కోసం కష్టాలు పడుతుంటే చలించిపోయి జల్, జంగల్, జమీన్ కోసం ఈ దేశ విముక్తి కోసం గర్జించాడు గోండుల తొలి పోరాటయోధుడు రాంజీగోండ్. భారతదేశంలో ఆంగ్లేయుల ఆధిపత్యం అణచివేతకు వ్యతిరేకంగా సాయుధ పోరాటాలు నడిపిన చరిత్ర ఆదివాసులది. స్వయంపాలన కోసం, ఆత్మగౌరవం కోసం, పరాయి పాలనను వ్యతిరేకించటం ఆదివాసులకు మొదటి నుండి వెన్నతో పెట్టిన విద్యగా ఉన్నది. 1260 – 1300 మధ్య కాలంలో మేడారం కేంద్రంగా సమ్మక్క సారలమ్మ పోరాటం జరిగింది. 1778లో బీహార్ కొండల్లో పహడీయుల తిరుగుబాటు జరిగింది. ఈ తిరుగుబాటు పోరాటాల నుంచి వారసత్వంగా ఆదిలాబాద్ అడవితల్లి ఒడి నుంచి ఆవిర్భవించిన ఆదివాసీ విప్లవ జ్వాలే రాంజీగోండ్. మధ్య భారతదేశంలో గోండ్వాన ప్రాంతానికి చెందిన ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసీ గోండుల నాయకత్వంలో రాంజీగోండ్ రోహిల్ల తిరుగుబాటు జరిగింది. గోండుల పోరాటయోధుడు రాంజీగొండ్‌ను స్మరించుకునే వారు లేరు. మధ్య భారతదేశంలోని మహారాష్ట్ర, ఒడిషా, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, రాష్ట్రాల్లో నివసించే అనేక ఆదివాసీ తెగల సముహలతో గోండ్వాన రాజ్యం బ్రిటిష్ పాలనకు పూర్వమే ఉంది. ఆదివాసి తెగలలో ప్రధానమైన గోండ్ తెగ పోరాటానికి, వీరత్వానికి చిహ్నంగా ఉంది. మధ్యప్రదేశ్‌లో గోండ్, మారియ గోండ్ ఉప తెగలు కాగా, మహరాష్ట్ర, ఆంధ్ర, ఒడిశాలలో రాంజీ గోండ్, దుర్వగోండ్ ఉపతెగలుగా ఉన్నాయి. వీరిని 'కొయుతుర్'గా కూడా పిలుస్తారు. గోండుల పరిపాలన 1240–1750 వరకు సుమారు ఐదు శతాబ్దాల స్వేచ్ఛ, సమానత్వంతో కొనసాగింది.గోండ్వాన రాజ్యన్ని భీమ్ బలా సింగ్ సిర్పూర్‌ను రాజధానిగా చేసుకొని పాలించాడు. ఆ తరువాత అతని వారసులు కుర్ణ బలా సింగ్, హీర్ సింగ్, తల్వార్ సింగ్, కేర్ సింగ్, రాంసింగ్, సుర్జా బలాసింగ్ పరిపాలన కొనసాగించారు. సుర్జా బలాసింగ్ డిల్లీ సుల్తాన్‌ల సైన్యంతో యుద్ధం చేసి విజయం సాధించాడు. దీంతో సుల్తాన్లు "షేర్ షా" బిరుదును సుర్జాబలాసింగ్‌కు కానుకగా ఇచ్చారు. అందుకే గోండు రాజులు తమ పేరు చివర సింగ్‌కు బదులుగా "షా" పెట్టుకున్నారు. సుర్జాబలాసింగ్ తనయుడు ఖండాయ బలాల్ షా రాజదాని సిర్పూర్ టీ ని "చంద్రపూర్"కు మార్చాడు. గోండు రాజులు తొమ్మిది మందిలో చివరివాడైన నీల్ కంట్ షాను మరాఠీలు బందీని చేసి చంద్రపూర్‌ను ఆక్రమించారు. దీనితో గోండ్వాన ప్రాంతం 1750–1802 వరకు మరాఠీల ఆధినంలో ఉంది. మరాఠీ రాజులు బ్రిటిష్ వారికి తలొగ్గి గొండ్వానను తెల్లదొరలకు అప్పగించారు. గొండుల పాలన అంతమై ఆంగ్లేయులు, నైజాం పాలనప్రారంభమైనది. వీరి పాలనలో ఆదివాసుల స్వేచ్ఛ హక్కులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఆదివాసుల పైన అఖండ నిర్బంధాన్ని అమలు చేశారు. నైజాం దోపిడీ పాలనకు వ్యతిరేకంగా తమ అస్తిత్వం కోసం హక్కుల కోసం తిరుగుబాటు చేశారు. ఈనేపథ్యంలోనే గోండుల్లో ధైర్యశాలి మర్సికోల రాంజీ గోండ్ 1836–1860 మధ్య కాలంలో జనగాం (ఆసిఫాబాద్) కేంద్రంగా బ్రిటిష్ సైన్యాన్ని ధీటుగా ఎదుర్కొన్న తొలి ఆదివాసీ గోండ్ వీరుడిగా పేరు గాంచాడు.రొహిల్లా సిపాయిల తిరుగుబాటు ప్రధానంగా ఆసిఫాబాద్ తాలుకా నిర్మల్ కేంద్రంగా జరిగింది. నాటి గోండులలో పోరాట పటిమ గల రాంజీ గోండ్ నాయకత్వంలో తిరుగుబాటు ఉధతమైంది. రొహిల్ల తిరుగుబాటులో కీలక ఘట్టం 1860 మార్చి ఏప్రిల్‌లో జరిగింది. సిర్పూర్, ఆసిఫాబాద్, ఊట్నూర్, చెన్నూర్, లక్షెటిపేట్ వంటి ఏజెన్సీ ప్రాంతాలు బ్రిటిష్ వారి దౌర్జన్యంతో అల్లకల్లోలంగా మారాయి. రాంజీగోండు నాయకత్వంలో 1000కి పైగా గోండ్ ఆదివాసులు, విల్లంబులు, కోడవళ్ళు, తల్వార్ ధరించి సాయుధ పోరాటానికి జంగ్ సైరన్ మోగించారు. ఆదివాసీలు, రొహిల్లలు కలిసి నిర్మల్ సమీపంలో




కొండలను కేంద్రంగా చేసుకొని పోరాటం చేశారు. బ్రిటిష్ పాలకులను గడగడలాడించారు. తెగించి పోరాటం చేస్తున్న ఆదివాసీలను నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపారు. బ్రిటిష్ సైన్యంతో సాగిన సాయుధ పోరులో ఆదివాసులు వీరమరణం పొందారు. రాంజీగోండుతో సహా వెయ్యి మందిని పట్టుకొని నిర్మల్ నడిబొడ్డున ఉన్న ఊడల "మర్రి చెట్టుకు 1860 ఏప్రిల్ 9న" ఉరితీశారు. అందుకే ఆ మర్రి చెట్టు వెయ్యి ఊడల మర్రిగా ప్రసిద్ధి చెందింది. ఆదివాసుల సాయుధ పోరాటాన్ని, రాంజీగోండు పౌరుషాన్ని తెలియజేస్తూ, నేటి ఆదివాసి సమాజానికి ఆదివాసి ఆత్మగౌరవ పోరాటాలకు సంకేతంగా ఉన్న ఆ మర్రిచెట్టును 1995లో ఈ దోపిడీ పాలకులు నరికివేశారు. ఆదివాసుల చరిత్రను తుడిచి వేశారు. దేశ ప్రథమ స్వాతంత్ర పోరాటం తరువాత బ్రిటిష్, నిజాం నిరంకుశ పాలనపై విప్లవ సాయుధ పోరాటం చేసి ఎదురొడ్డి ప్రాణాలు అర్పించిన ఘనత తొలి ఆదివాసీ పోరాట యోధుడిగా రాంజీ గోండుకు దక్కింది. నేటి ఆదివాసీ సంఘాలు, ఆదివాసీ మేధావులు, చరిత్రను వెలికి తీయాలి. ముఖ్యంగా ఆదివాసి సమాజానికి తెలియజేయాలి. దేశ స్వాతంత్ర పోరాట చరిత్రలో, విప్లవ పోరాట సాహిత్యంలో రాంజీగోండ్ గురించి విశ్లేషణాత్మకంగా రాయలేదు. సరైన స్థానం ఇవ్వలేదు. ఇప్పటికైనా నిర్మల్‌లో మర్రిచెట్టు స్థానంలో రాంజీగోండు స్థూపం నిర్మించడానికి ప్రభుత్వం, ఆదివాసీ సంఘాలు, మేధావులు నడుం కట్టాలి.దేశంలో, తెలంగాణలో ఆదివాసీలు అస్తిత్వపు అంచులలో కొట్టుమిట్టాడుతున్నారు. పాలకులు రిజర్వు ఫారెస్ట్, టైగర్ జోన్, సింగరేణి ఓపెన్ కాస్ట్, యురేనియం నిక్షేపాలు, హరితహారం, పేరుతో ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మంజిల్లాల్లో ఆదివాసీలను గోతిలో పాతి పెడుతున్నారు. ఏజెన్సీ అరణ్యంలో ఉన్న సహజ సంపద, ఖనిజ వనరులను బహుళజాతి కంపెనీలకు దొడ్డిదారిలో ఇష్టారాజ్యంగా, చట్టవిరుద్ధంగా దోచి పెడుతున్నారు. ఆదివాసులను నిలువుగా నిర్వాసితులను చేస్తున్నారు. ఆదివాసులకు 100శాతం ఉద్యోగాలు కల్పించే జీఓ 3రద్దు చేసి ఆదివాసీల కడుపు కొట్టారు 1/70, పేసా, 2006లో అటవీ హక్కుల చట్టం ఇతర ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘించి విచ్చలవిడిగా గిరిజనేతరులు ఏజెన్సీలోకి వలసలు వచ్చి ఆదివాసి గోండుల భూములు కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం, వడ్డీ వ్యాపారం చేస్తున్నారు. నోరులేని నిరక్షరాస్యులైన అమాయకపు ఆదివాసీల వేదన అరణ్య రోదనగా మారింది. మౌలిక వసతులు విద్య, వైద్యం లేక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. స్వయంపాలన కోసం జల్ జంగల్ జమీన్‌ల కోసం స్వయంపాలన కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదులపై నిజాం నవాబులపైన విప్లవ సాయుధ పోరాటం చేసి వీరమరణం పొందిన మర్సికోల రాంజీగోండ్ నేటి ఆదివాసి యువతరానికి ఆదర్శం. ఆదివాసీ ఆత్మగౌరవ పోరాటాలను మరింత పదునెక్కిందాం. అదే రాంజీగోండ్ త్యాగానికి మనం అర్పించే ఘన నివాళి అవుతుంది.


# పీఎం ఇంటర్న్‌షిప్ దరఖాస్తు గడువు పొడిగింపు : ఎండీ యాకూబ్ పాషా

నివాస్ న్యూస్ ప్రతినిధి రామవరం, ఏప్రిల్ 09 : పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ 2025 దరఖాస్తు గడువు ఈ నెల 15 వరకు పొడిగించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ.యాకూబ్ పాషా బుధవారం తెలిపారు. ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైన వారికి స్టైపెండ్ కింద ముందుగా రూ.6 వేలు అనంతరం ప్రతీ నెల రూ.5 వేల చొప్పున కేంద్రం ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, పాలిటెక్నిక్ డిప్లొమా, డిగ్రీ చదివిన వారికి అవకాశం అన్నారు. 21 నుండి 24 ఏండ్ల మధ్య వయస్సు కలిగి, సంవత్సర ఆదాయం ర.8 లక్షల లోపు ఉన్న వారు మాత్రమే ఈ పథకానికి అర్హులని తెలిపారు. దేశంలోని 500 ప్రసిద్ధ కంపెనీలు ఇంటర్న్‌షిప్ భాగస్వాములుగా ఉన్నట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో రెండో దశలో 5,357 మందికి ఇంటర్న్‌షిప్‌కు అవకాశం ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల యువత తమ ఆధార్ కార్డ్ లింక్ అయి ఉన్న ఫోన్ నంబరుతో ఈ నెల 15 లోపు తమ వివరాలు pminternship.mca.gov.in వెబ్‌సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంటర్న్‌షిప్ నకు ఎంపికైన వారికి తాము నివసిస్తున్న ప్రాంతంలోనే ఒక సంవత్సరం పాటు అవకాశం కల్పిస్తారని, కావున ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# "ఈటల మహాయాత్ర - కమలం పగ్గాలకు అభినవ పాత్ర..?"

## చుంచు కుమార్ జోష్యం కళ్లముందు నిజం అవుతోందా..?

## హుజూరాబాద్ నుంచి హస్తిన వరకు సాగిన చరిత్రాత్మక ప్రస్థానం - కమలం పార్టీకి కొత్త ఊపిరి..!





నివాస్ న్యూస్ - ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి ఏప్రిల్ 9

తెలంగాణ బీజేపీలో కొత్త అధ్యక్ష నియామకం చర్చనీయాంశమవుతోంది. ఎటు చూసినాఒకే పేరు వినిపిస్తోందిఈటల రాజేందర్. పార్టీ అంతర్గత విభేదాలకు పరిష్కారంగా, నాయకత్వ విషయంలో ప్రజల్లో విశ్వాసాన్ని బలపరిచే మార్గంగా కమలం అధిష్ఠానం ఈటల వైపు మొగ్గుచూపుతున్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ వేళలో ఆరు నెలల క్రితం చుంచు కుమార్ చేసిన జోష్యంఈటల పేరు కమలం పగ్గాలకు వస్తుందనిఇప్పుడు కళ్లముందు నిజం అవుతుండటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

ఈటల రాజేంద్ర రాజకీయ విశ్వరూపం:

సామాజిక సమీకరణాల్లో బలమైన చిహ్నం - ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఆయన, అన్ని వర్గాల మద్దతును కూడగట్టే నాయకుడు.

హుజూరాబాద్ నుంచి హస్తిన వరకు సాగిన పోరాట ప్రస్థానం - ప్రజా ఉద్యమాల మిళితంగా ఎదిగిన విప్లవాత్మక నాయకత్వం.

ప్రజల కష్టాల్లో తన బాధలు చూసుకునే మనస్తత్వం - వినయం, వినోదం కలగలసిన నాయకత్వ శైలి.

పార్టీలో వ్యూహాత్మక చలనశీలతకు ప్రతీక - అన్ని వర్గాల సమన్వయానికి మార్గదర్శి.

లబండి సంజయ్ త్యాగంతో తెరచిన కొత్త దారి:

తన పదవిని స్వచ్ఛందంగా వదులుకుని పార్టీ ప్రయోజనాలను కేంద్రంగా ఉంచిన బండి సంజయ్ త్యాగం, ఈటలకు మార్గం సుగమం చేసింది. ఇది చరిత్రలో గుర్తుండిపోయే రాజకీయ సమర్పణగా నిలుస్తుందని విశ్లేషకుల అభిప్రాయం.

చుంచు కుమార్ జోష్యం - యువతకు బంగారు భవిష్యం

అంతకుముందే ఈటల సామాజిక బలం, ప్రజాధారణ, యువతలో ఆదరణ all combined into one undeniable future vision—అని అంచనా వేసిన చుంచు కుమార్ జోష్యం ఇప్పుడు నిజమవుతుందనడం అనిపిస్తోంది.

కమలం భవిష్యత్తుకు కొత్త ప్రతిపాదన - ఈటల నాయకత్వంలో వ్యూహాత్మక దిక్సూచి?

ఈటల నేతృత్వంలో పార్టీకి కొత్త శక్తి, కొత్త మలుపు రావొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్ర రాజకీయ సమీకరణాలు మారిపోవడం ఖాయమనే విశ్వాసం బలపడుతోంది. ఈటల రాజకీయ శక్తి - చుంచు కుమార్ జోష్యం - కమలం పార్టీకి కొత్త భవితవ్యానికి సంకేతం!

తెలంగాణ బీజేపీలో మార్గదర్శకుడిగా ఈటల అధికారిక పగ్గాలు అందుకోనున్నారా..?

# మోహన్ బాబు ఇంటి ముందు బైఠాయించిన మంచు మనోజ్

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 9

మంచు మోహన్ బాబు కుటుంబంలో గత కొంతకాలంగా వివాదాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. మంగళవారం తన కారు పోయిందని మంచు మనోజ్ పోలీసుల కు ఫిర్యాదు చేశారు. తన సోదరుడు విష్ణు ఇదంతా చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం జల్‌పల్లిలోని మోహన్‌బాబు నివాసానికి మనోజ్ చేరుకున్నారు. ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా గేటు తెరవకపోవడంతో ఆయన అక్కడే బైఠాయించి నిరసన తెలియజేశారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. మీడియాతో మంచు మనోజ్ మాట్లాడారు. ఆస్తి గొడవ కాదన్నారు. ఇన్ని గొడవలు జరుగుతున్నా అధికారులు స్పందించడం లేదన్నారు. ఏప్రిల్ 2న పాప పుట్టిన రోజును కుటుంబంతో కలిసి సెలబ్రేట్ చేసుకోవాలని ఇక్కడకు వచ్చాము. అయి తే.. పరిస్థితులు బాగోలేక పోవడంతో జైపూర్‌కు వెళ్లాము. నాకు ఈ ఆస్తి వద్దని నాన్నకు ఎప్పుడో చెప్పాను. ఇది ఆస్తి గొడవ కాదు. విద్యార్థుల భవిష్య త్తు కోసమే ఇదంతా. అక్క డే ఈ గొడవ మొదలైంది. డిసెంబర్ నుంచి గొడవలు జరుగుతున్నా ఇప్పటి వరకు ఛార్జ్ షీట్ ఫైల్ చేయలేదు. కత్తులు, గన్ లతో మమ్మల్ని కొట్ట డానికి వచ్చారు. ఇందుకు సంబంధించిన సాక్ష్యాదా రాలను పోలీసులకు ఇచ్చాను. అని మనోజ్ అన్నారు. నా ఇంటిలోకి నన్ను వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. హైకోర్టు ఆర్డర్ ఇచ్చినప్పటికి నన్ను అనుమతి ఇవ్వడం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిపై స్పందించాలి. ఇంట్లో నా కుక్క పిల్లలు ఉన్నాయి. వాటిని ఇవ్వమని అడుగుతున్నా. ఆస్తి కోసం ఏనాడు కొట్లాట చేయలేదు. నా తల్లి మీద ప్రమాణం చేస్తున్నా.. నేనంటే విష్ణుకి కుళ్లు.. కోర్టు ఆర్డర్ ఉన్నా నన్ను ఇంట్లోకి రానివ్వడం



లేదు. తప్పుడు సంతకాలతో కోర్టును పక్కదారి పట్టిస్తున్నా రు.'అని మనోజ్ తెలిపారు.

# కరుణగిరిలో పోషణ పక్షోత్సవ వేడుకలు

నివాస్ న్యూస్ ప్రతినిధి

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 09 : ఖమ్మం రూరల్ మండలం ఏదిలాపురం మున్సిపాలిటీ పరిధి రాజీవ్ గృహకల్ప కాలనీలో గల అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రూరల్ మండలం స్పెషల్ ఆఫీసర్ జి.జ్యోతి, ఐసీడీఎస్ రూరల్ ప్రాజెక్ట్ సీడీపీఓ కమలాప్రియ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత కాలనీలో ఇటీవల ఆడబిడ్డకు జన్మనిచ్చిన వెలగోటి రవి - నాగమణి దంపతుల ఇంటిని సందర్శించారు. శిశు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ ఆదేశానుసారం మా ఇంటి మణిదీప్వం కార్యక్రమంలో భాగంగా నాగమణి, రవి దంపతులను ఘనంగా సత్కరించి, స్వీట్ బాక్స్ ను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన పోషణ పక్షోత్సవ కార్యక్రమాలకు హాజరయ్యారు. చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు రక్తహీనతకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మాతా శిశు సంరక్షణకు ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించి, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ షామిలీ, సెక్టార్ పర్యవేక్షకురాలు పుష్పలత, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటర్ పోల్ అధికారి సోనాల్ మెరుపులే మెరుపులు



కొంత గ్యాప్ తర్వాత నాగార్జున 'ది ఘోస్ట్' చిత్రంతో కంబ్యాక్ అవుతోంది సోనాల్ చౌహాన్. ఈ సినిమా విజయంపై సోనాల్ చాలా హోప్స్ పెట్టుకుంది. ప్రస్తుతం కింగ్ తో కలిసి ఘోస్ట్ ప్రచారంలోనూ బిజి బిజీగా ఉంది. నాగార్జున - సోనాల్ చౌహాన్ కాంబినేషన్ లో యాక్షన్ ఎంటర్ టైనర్ ది ఘోస్ట్ అక్టోబర్ 5 న దసరా సందర్భంగా సినిమా హాళ్లలో విడుదలవుతోంది. విడుదల దగ్గర పడుతుండగా టీమ్ ఎంతో ఉత్సాహంగా ప్రచారం చేస్తోంది. తాజాగా తమిళ వెర్షన్ ప్రమోషన్స్ కోసం కింగ్ నాగార్జునతో కలిసి సోనాల్ చెన్నైకి వెళ్లింది. సోనాల్ స్వయంగా ఇన్ స్టాగ్రామ్ లో ఫ్లైట్ నుండి నాగార్జునతో ఉన్న ఫోటోలను షేర్ చేయగా వైరల్ అయ్యాయి. ఈ ఫోటోలకు 'వణక్కం చెన్నై' అని క్యాప్షన్ ఇచ్చారు. రెండ్రోజుల క్రితమే నాగార్జున సోనాల్ చౌహాన్ ద ఘోస్ట్ టీమ్ ఈ సినిమా ట్రైలర్ విడుదలకు చెన్నైకి వెళ్లారు. సోనాల్ లేటెస్ట్ ఫోటోషూట్ అంతే వైరల్ గా మారింది. చెన్నైలో జరిగిన ప్రమోషన్ ఈవెంట్ లో సోనాల్ వెండితో డిజైన్ చేసిన ధగధగల గౌనులో మైండ్బ్లోయింగ్ లుక్ తో అందరినీ ఆశ్చర్యపరిచింది. స్ట్రాప్ లెస్ సిల్వర్ సీక్విన్ డ్రెస్ లో థై స్లిట్ ఎలివేషన్ తో మతులు చెడగొట్టింది. సిల్వర్ లైనింగ్స్ %ా%. అంటూ స్టార్స్ ఈమోజీలను సోనాల్ షేర్ చేసింది. ది ఘోస్ట్ అక్టోబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఘోస్ట్ కథాంశం లీక్....!గ్యాంగ్ స్టర్ల నుండి తన సోదరిని మేనకోడలును రక్షించే లక్ష్యంతో నాగార్జున ఎలాంటి సాహసాలు చేసాడన్నదే సినిమా. ఇందులో ఇంటర్ పోల్ అధికారి విక్రమ్ పాత్రలో అతడు కనిపిస్తాడు. సోనాల్ చౌహాన్ మరొక ఇంటర్ పోల్ ఆఫీసర్గా ఈ సాహసోపేతమైన పనిలో ఘోస్ట్ కి సహాయం చేస్తుంది. ది ఘోస్ట్ బాక్సాఫీస్ వద్ద చిరంజీవి 'గాడ్ ఫాదర్'తో పోటీపడుతున్న సంగతి తెలిసిందే.. ది ఘోస్ట్ మేకర్స్ ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీ - తమిళంలో విడుదల చేస్తున్నారు. తెలుగు వెర్షన్ విడుదలైన వారం తర్వాత హిందీ వెర్షన్ ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారని గుసగుస వినిపిస్తోంది.

# నాలుగు చేతులా సంపాదిస్తున్న కథానాయిక


పరిశ్రమలో ఆల్ రౌండర్ నైపుణ్యంతో దూసుకుపోవడం కొందరికే సాధ్యం. బాలీవుడ్ లో నటిగా నిర్మాతగా రాణించిన కథానాయికల్లో జూహీ చావ్లా- రవీనా టాండన్- అనుష్క శర్మ పేర్లు ప్రముఖంగా వినిపించేవి. తర్వాత పలువురు కథానాయికలు నిర్మాతలుగా ప్రయత్నించినా విఫలమయ్యారు. కానీ నేటితరంలో సక్సెస్ ని ఆస్వాధిస్తున్న యువనాయికగా ఆలియా భట్ పేరు ఈ జాబితాలో చేరింది. నిర్మాత కమ్ ఎంటర్ప్రెన్యూర్ గా హీరోయిన్ గా ఈ యంగ్ బ్యూటీ బిజీ బిజీ. పరిశ్రమలో అగ్ర కథానాయికగా తన హోదాను కొనసాగిస్తోంది. వరుస బ్లాక్ బస్టర్లతో గోల్డెన్ లెగ్ గా వెలిగిపోతోంది. ఈ ఏడాదిలో నాలుగు బ్లాక్ బస్టర్లలో నటించింది. గంగూబాయి కతియావాడి- డార్లింగ్స్ బ్రహ్మాస్త్రలో భాగమైంది. మరోవైపు సోషల్ మీడియాల ద్వారా ఆర్జనలోను దూసుకుపోతోంది. వ్యాపార రంగంలో కూడా ఆలియా రాణిస్తోంది. తను ఇప్పటికే పిల్లల దుస్తుల వ్యాపారంలోకి ప్రవేశించింది. ఇప్పుడు ఆమె కొత్త శ్రేణి ప్రసూతి దుస్తుల వ్యాపారాన్ని ప్రారంభించింది. తాజాగా తన మెటర్నల్ వేర్ గురించి సోషల్ మీడియాలో షేర్ చేసింది. మునుముందు కొన్ని నెలల్లో మీరు ఎలా కనిపించబోతున్నారో లేదా ఎలా ఫీల్ అవుతారో మీకు తెలియదు. ధరించడానికి సరైన దుస్తులను కనుగొనలేకపోవడంతో ఒత్తిడికి లోనవుతారు అని వ్యాఖ్యను జోడించింది. అలియా భట్ తనకు పిల్లలు ఇంకా



కలగకపోయినా తన కిడ్స్ వేర్ వ్యాపారాన్ని ప్రారంభించింది. ఇప్పుడు రణబీర్ కపూర్ కి భార్యగా గర్భిణిగా ఉంది. జూన్ 2022 లో తాను మదర్ కాబోతున్న విషయాన్ని ప్రకటించింది. ఈ ఆనంద క్షణంలో ఇలా మెటర్నల్ వేర్ వ్యాపారంలోను సత్తా చాటుతోంది. యువతరంలో ఆలియాకు ఉన్న క్రేజ్ ను క్యాష్ చేసుకునేందుకు బ్రాండ్లు తన వెంట పడుతున్నాయి.

# ఆఫర్లు లేక అందుకు సై అన్న షాలిని.. విజయ్ రికమెండేషనా?

షాలిని పాండే.. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకమైన పరిచయాలు అవసరం లేదు. విజయ్ దేవరకొండ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపుదిద్దుకున్న 'అర్జున్ రెడ్డి' మూవీతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన షాలిని పాండే.. తొలి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్ ను తన ఖాతాలో వేసుకుంది. ఇందులో ప్రీతి పాత్రను అద్భుతంగా పోషించి విమర్శకుల నుంచి ప్రశంసలు దక్కించుకుంది. తన అమాయకపు చూపులు ఆకట్టుకునే అందం తో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరయ్యింది. ఈ మూవీ తర్వాత విజయ్ దేవరకొండ స్టార్ హీరోగా ఎదిగాడు. అయితే షాలిని కెరీర్ మాత్రం అందుకు భిన్నంగా సాగింది. 'అర్జున్ రెడ్డి' వంటి సూపర్ హిట్ అనంతరం షాలిని పాండే తెలుగుతో పాటు మలయాళం తమిళం హిందీ భాషల్లో నటించింది. కానీ ఎక్కడా స్టార్ హోదా ను అందుకోలేకపోయింది. కనీసం ఒక సూపర్ హిట్ ను కూడా ఖాతాలో వేసుకోలేకపోయింది. దీంతో ఈ అమ్మడి కెరీర్ చాలా స్లో అయిపోయింది. ఆఫర్లు కూడా అంతంత మాత్రంగానే వస్తున్నాయి. టాలీవుడ్ లో అయితే షాలిని వైపే ఎవరూ చూడటం లేదు. పైగా కెరీర్ ప్రారంభంలో బొద్దుగా ఉన్న షాలిని పాండే.. ఇటీవల బక్కచిక్కి జీరో సైజు కి మారింది. అయినా సరే ఆమెకు కలిసొచ్చింది ఏమీ లేదు. ఇక ఇలాంటి తరుణంలో షాలిని పాండే గురించి ఓ క్రేజీ న్యూస్ తెరపైకి వచ్చింది. అదేమిటంటే ఆఫర్లు లేక ఈ భామ తాజాగా ఓ ఐటెం సాంగ్ చేసేందుకు సై అన్నదట. ఇంతకీ షాలిని ఏ సినిమాలో స్పెషల్ సాంగ్ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందో తెలుసా.. 'ఖుషి'. విజయ్ దేవరకొండ సమంత జంటగా నటిస్తున్న ప్రేమ కథా చిత్రమిది. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ వారు నిర్మిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ను కంప్లీట్ చేసుకుంటున్న ఈ చిత్రం



డిసెంబర్ 23న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కాబోతోంది. అయితే ఈ చిత్రంలో ఓ అదిరిపోయే ఐటమ్ సాంగ్ ను ప్లాన్ చేస్తున్నారట. అయితే ఆ సాంగ్ కోసం విజయ్ స్వయంగా షాలిని పాండే ను రికమెండ్ చేశాడట.

## నివాస్ న్యూస్ సినిమా

# తానొకటి తలిస్తే దైవమొకటి తలచింది



'ఉప్పెన' లాంటి బ్లాక్ బస్టర్ చిత్రంతో కథానాయికగా తెరంగేట్రం చేసింది కృతి శెట్టి. ఈ కన్నడ భామకు యువతరంలో అసాధారణ ఫాలోయింగ్ ఏర్పడింది. అదే క్రమంలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు సంతకాలు చేసిన సంగతి తెలిసిందే. కానీ తానొకటి తలిస్తే దైవమొకటి తలచిన చందంగా అయ్యింది. ఉప్పెన తర్వాత ఒక్కటంటే ఒక్క హిట్టు లేదు. ఇప్పటికే పలు సినిమాలు చేసినా వరుస ఫ్లాప్ లను చవిచూసింది. నితిన్ తో మాచర్ల నియోజకవర్గం.. రామ్ తో వారియర్ పెద్ద ఫ్లాపులయ్యాయి. ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి కూడా ఫ్లాప్ ల జాబితాలో నిలవడంతో కృతి తీవ్రంగా నిరాశపడింది. అయినా మూడు ఫ్లాప్ లు వచ్చినా కృతికి ఇప్పటికీ డిమాండ్ ఉంది. కానీ ఇటీవల కృతి సినిమాలకు సైన్ చేయడానికి తొందరపడటం లేదని తెలిసింది. వరుస ఆఫర్లు వెల్లువెత్తుతున్నప్పటికీ ఏదో ఒకటి సంతకం చేయడానికి తొందరపడటం లేదు. స్క్రిప్ట్ ను జాగ్రత్తగా పరిశీలిస్తోంది. కొన్నిటిని ఇప్పటికే సున్నితంగా తిరస్కరించింది. మంచి స్క్రిప్టు.. నటనకు ఆస్కారం ఉన్న పాత్ర లేకపోతే కథానాయికలు ఎంతగా ప్రయత్నించినా వైఫల్యాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందుకే తన పునరాగమన చిత్రంతో హిట్టు కొట్టి మంచి ప్రభావం చూపేలా చూసుకోవాలని కృతి కోరుకుంటోంది.